ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY

5

విశాఖపట్నం

జిల్లా వార్తలు

శనివారం 19 జూలై 2025



గంజాయి సేవిస్తున్న వారిని పట్టించిన డ్రోన్

పెందుర్తి, జూలై 18 (ఆంధ్రజ్యోతి): గుట్టుగా గంజాయి సేవిస్తూ మత్తులో తేలుతున్న యువకులను డ్రోన్ పట్టించింది. సుజాతనగర్ సమీపాన నాగమల్లి లేఅవుట్ కొండ ప్రాంతంలో శుక్రవారం సీఐ సతీశ్‌కుమార్ ఆదేశాలతో పోలీసులు డ్రోన్ సర్వైలెన్స్ నిర్వహించారు. ఆ సమయంలో ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా తుప్పల్లో సంచరిస్తున్నట్టు గమనించారు. డ్రోన్ చూపిన చిత్రం ఆధారంగా పోలీసులు అక్కడికి చేరుకోవడంతో గంజాయి సేవిస్తున్న యువకులు పట్టుబడ్డారు. తనిఖీల్లో వారి నుంచి 200 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

స్మార్ట్ మీటర్లపై రగడ



వైసీపీ హయాంలో వ్యవసాయ మోటార్లకు ఏర్పాటు

- ఆ తరువాత పంచాయతీలు, పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలకు...
- నెలకు 200 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగించే గృహాలకు కూడా అమర్చాలని వారం క్రితం నిర్ణయం
- ఒప్పుకోబోమని సంఘాల హెచ్చరిక
- మీటరుకు రూ.7 వేలు వసూలు చేస్తారనే అపోహలు
- రూపాయి కూడా తీసుకోబోమంటున్న అధికారులు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విద్యుత్ స్మార్ట్ మీటర్లపై ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో రోజూ ఎక్కడో ఒకచోట నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. వాటిని వినియోగదారులు వ్యతిరేకిస్తున్నారు. ముఖ్యంగా విశాఖపట్నంలో అయితే అపార్ట్‌మెంట్ల అసోసియేషన్లు సమావేశాలు పెట్టుకొని తాము స్మార్ట్ మీటర్లు బిగిస్తే ఒప్పుకోబోమని ప్రకటిస్తున్నాయి. దీనికి అనేక కారణాలు ఉన్నాయి.

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ స్మార్ట్ మీటర్ల కార్యక్రమం మొదలైంది. మొదట వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకే పరిమితం అంటూ ప్రకటించారు. వ్యవసాయ విద్యుత్‌కు రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తున్నందున ఆ వినియోగం ఎక్కడ ఎంత మేరకు ఉందో కచ్చితంగా తెలుసుకోవడానికి ఇవి ఉపయోగపడతాయంటూ పొలాల్లో మోటార్లకు అమర్చారు. ఆ తరువాత ప్రభుత్వ కార్యాలయాల నుంచి బిల్లులు సరిగ్గా వసూలు కావడం లేదని, అలాగే పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల బిల్లులు పేరుకుపోతున్నాయని, వాటి లెక్కలు తేల్చడానికి ఈ స్మార్ట్ మీటర్లు పెడతామంటూ...ఇటీవల వాటికి శ్రీకారం చుట్టారు. ఆ తరువాత కమర్షియల్, ఇండస్ట్రియల్ వినియోగదారులకు పెడతామన్నారు. ఇప్పుడు అంటే మూడు నెలల నుంచి...ఇళ్లలో నెలకు 200 యూనిట్లకు పైబడి విద్యుత్ ఉపయోగించే

... మిగతా 8వ పేజీలో

జిల్లాలో ఎన్ని ఏర్పాటు చేశారంటే...

- విశాఖ జిల్లాలో మొత్తం విద్యుత్ సర్వీసులు 10,33,943.
- ప్రభుత్వ సంస్థల్లో సర్వీసులు 13,458 ఉండగా 12,600 అమర్చారు.
- పంచాయతీలు, పరిశ్రమలు, వాణిజ్య సర్వీసులు అన్నీ కలిపి 2,11,000 ఉండగా వాటిలో ఇప్పటి వరకూ 57,329 స్మార్ట్ మీటర్లు పెట్టారు. ఇంకా 1,53,686 పెట్టాల్సి ఉంది.
- గృహ వినియోగదారులకు అక్కడక్కడా ఏర్పాటుచేస్తున్నారు. పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు.



కప్పస్తంభం వద్ద అశోక్‌గజపతిరాజు దంపతులు

అప్పన్న సన్నిధిలో అశోక్‌గజపతిరాజు

- గవర్నర్‌గా నియమితులైన తరువాత తొలిసారిగా దర్శనానికి రాక
- స్వాగతం పలికిన అధికారులు, పండితులు, ఉద్యోగులు

సింహాచలం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): గోవా గవర్నర్‌గా నియమితులైన తరువాత తొలిసారిగా వరాహలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన పూసపాటి అశోక్‌గజపతిరాజుకు శుక్రవారం సింహగిరిపై ఘనస్వాగతం లభించింది. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వేండ్ర త్రినాథరావు ఆధ్వర్యంలో నాదస్వర విద్వాంసుల మంగళకర వాయిద్యాల నడుమ ఆలయ పండితులు, వైదికులు, ఆగమ పాఠశాల విద్యార్థులు అశోక్‌గజపతిరాజు దంపతులను సాదరంగా స్వాగతించారు. ధ్వజస్తంభం వద్ద పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. ఆయన గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేసి, శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. కప్పస్తంభ ఆలింగనం, గోదాదేవి అమ్మవారి దర్శనం అనంతరం పండితులు చతుర్వేద స్వస్తి వచనాలతో ఆశీర్వచనాలిచ్చారు. దేవస్థానం ఈఓ త్రినాథరావు శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు. అలాగే అశోక్‌గజపతిరాజును దేవస్థానం ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, సింహగిరి వర్తకసంఘం

... మిగతా 8వ పేజీలో

జోరుగా మత్తు మందుల విక్రయం



- గడువు తీరిన మందులు కూడా...
- తూతూ మంత్రంగా ఔషధ నియంత్రణ శాఖ తనిఖీలు
- దాడులకు సంబంధించి ముందే సమాచారం
- మెడికల్ స్టోర్స్ ఏర్పాటుకు అనుమతులు, రెన్యువల్‌కు భారీగా వసూళ్లు
- కార్యాలయంలో చక్రం తిప్పుతున్న చిరుద్యోగి!

విశాఖపట్నం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): **జిల్లాలోని పలు మెడికల్ స్టోర్స్‌లో మత్తు కలిగించే మందులు, కాలంచెల్లిన మందుల విక్రయాలు యథేచ్ఛగా సాగిపోతున్నాయి. వాటిని నియంత్రించాల్సిన ఔషధ నియంత్రణ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దాడులకు సంబంధించి ఆ శాఖలోని ఓ చిరుద్యోగి దుకాణాల యజమానులకు ముందుగానే సమాచారం ఇస్తున్నారని, మొత్తం కార్యాలయాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.**

కొద్ది నెలల కిందట ఈగల్ టీమ్, విజిలెన్స్, పోలీసులు, ఔషధ నియంత్రణ అధికారులు సంయుక్తంగా జిల్లాలోని అనేక ప్రాంతాల్లో మెడికల్ స్టోర్స్ తనిఖీ చేశారు. కాలం చెల్లిన మందులు విక్రయిస్తున్నట్టు, కొన్ని స్టోర్స్‌లో ఫార్మాసిస్టులు లేకుండానే విక్రయాలు సాగి స్తున్నట్టు గుర్తించారు. ఆయా స్టోర్స్ అనుమతు లను తాత్కాలికంగా రద్దు చేశారు. అయితే తనిఖీలకు సంబంధించి కొన్ని స్టోర్స్ నిర్వా హకులకు ఔషధ నియంత్రణ పరిపాలన విభాగం అధికారుల నుంచి ముందుగానే సమాచారం వెళ్లినట్టు గుర్తించారు. దాంతో కొన్ని చోట్ల మత్తు కలిగించే మందులు, ఇంజక్షన్లు లభించలేదని సమాచారం. తాజాగా సిటీ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నుంచి వచ్చిన సమాచారంతో డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు నిర్వహించిన తనిఖీల్లో గోపాలపట్నం, మర్రి పాలెం తదితర ప్రాంతాల్లో మత్తు కలిగించే టాబ్లెట్లు విక్రయిస్తున్నట్టు గుర్తించారు. ఇతర శాఖల అధికారులతో నిర్వహించిన తనిఖీల్లో మత్తు మందులు, ఇంజక్షన్లు, గడువు తీరిన మందుల విక్రయాలు బయటపడుతున్నాయి. కానీ ఔషధ నియంత్రణ విభాగం అధికారుల దృష్టికి ఈ తరహా వ్యవహారాలు ఎందుకు రావడం లేదనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించడం, మెడికల్ స్టోర్స్ నిర్వాహకులతో కుమ్మక్కవ్వడమే దీనికి కారణంగా చెబుతున్నారు. అందుకే నగరంలో యథేచ్ఛగా మత్తుమందులు, ఇంజక్షన్ల విక్రయాలు సాగుతున్నాయని చెబుతున్నారు.

పర్యవేక్షణ లేకపోవడంతోనే..

ఔషధ నియంత్రణ విభాగం అధికారులు నిరంతరం మెడికల్ స్టోర్స్‌ను పర్యవేక్షించడంతో పాటు తనిఖీలు చేపట్టాలి. అయితే చూసీ చూడ నట్టు వ్యవహరించడం, కొన్నిచోట్ల తప్పులు జరుగుతున్న విషయం తెలిసీ పట్టనట్టు ఉండ డంతో మెడికల్ స్టోర్స్ నిర్వాహకులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. గతంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి తనిఖీల్లో పదికి పైగా దుకాణాల్లో గడువుతీరిన మందులను గుర్తించారు.

అనమతులకే పరిమితమా..?

జిల్లాలో మూడు వేలకు పైగా మెడికల్ స్టోర్స్ ఉన్నాయి. వాటిని పర్యవేక్షించేందుకు ముగ్గురు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. వారు నెలకు 40 దుకా ణాలను తనిఖీచేయాలి. కానీ ఈ ప్రక్రియను తూతూమంత్రంగా మార్చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. తనిఖీలపై దుకాణదారులకు ముందు గానే సమాచారం ఇచ్చి మరీ వెళ్లి లెక్కలు

... మిగతా 8వ పేజీలో

కరకచెట్టు పోలమాంబకు సారె సమర్పణ

పెదవాల్తేరు, జూలై 18 (ఆంధ్రజ్యోతి): కరకచెట్టు పోలమాంబ అమ్మవారికి శుక్రవారం భారీ సారెను సమర్పించారు. అమ్మవారి పుట్టిల్లు మద్దివారిపెద్దిలు, పెదవాల్తేరు ఆదర్శనగర్‌తో పాటు శివాజీ పాలెంలోని చినపోలమాంబ ఆలయం, చినవాల్తేరు శ్రీకనకమహాలక్ష్మి (దుర్గా) అమ్మవారి దేవాలయాల నుంచి మహిళలు పెద్దసంఖ్యలో సారెతో మేళతాళాలు, మంగళవాయిద్యాలతో పోలమాంబ ఆలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె.గాయత్రి, టీడీపీ నేతలు బైరెడ్డి పోతన్నరెడ్డి, బొట్ట వెంకటరమణ, పీతల అమరేంద్ర, ఒమ్మి అప్పారావు, సీహెచ్ జ్యోతి, కంభాపు శివారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.





ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు తలసేమియా రన్

- ఆర్కే బీచ్‌రోడ్డులో సాయంత్రం 6 గంటలకు నిర్వహణ
- సీఎం సతీమణి భువనేశ్వరి హాజరు

విశాఖపట్నం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): రామకృష్ణా బీచ్‌రోడ్డులో శనివారం సాయంత్రం ఆరు గంటలకు తలసేమియా రన్ నిర్వహించనున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియాపై అవగాహన కోసం ఈ రన్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి వస్తున్నారు. తలసేమియా పుట్టుకతో వచ్చే జన్యుపరమైన వ్యాధి. దీనితో బాధపడే పిల్లలకు ప్రతి 21 రోజులకు రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. అంటే ఎక్కువ మంది రక్తదానం చేస్తే ఆయా పిల్లలకు సాంత్వన లభిస్తుంది. దీనిపై అందరిలో అవగాహన కల్పించేందుకు ఈ రన్ నిర్వహిస్తున్నారు. ఇందులో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే అవకాశం ఉన్నందున పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు, పార్కింగ్ ఏర్పాట్లు చేశారు.

పరీక్ష ఫలితాల వెల్లడిలో జాప్యం

- మూడు నెలల క్రితం డిగ్రీ రెండు, నాలుగో సెమిస్టర్లు, పీజీ ఆర్గానిక్ కెమిస్ట్రీ, దూరవిద్య పరీక్షల నిర్వహణ
- ఇప్పటివరకూ ఫలితాలు వెల్లడించకపోవడంతో విద్యార్థుల ఆందోళన
- మూల్యాంకనమే ప్రారంభించలేదని సమాచారం




విశాఖపట్నం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): **ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలో పరీక్ష ఫలితాల విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతోంది. మూడు నెలల కిందట జరిగిన పరీక్షలకు సంబంధించిన ఫలితాలను అధికారులు ఇప్పటివరకూ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వీరిలో రెగ్యులర్ డిగ్రీ, పీజీ కోర్సులతో పాటు దూర విద్యలో వివిధ కోర్సుల విద్యార్థులు ఉన్నారు.**

సాధారణంగా ఏయూ పరిధిలో పరీక్షలు పూర్తయిన 45 రోజుల నుంచి రెండు నెలల్లో ఫలితాలను విడుదల చేస్తుంటారు. అయితే, ప్రస్తుతం విడుదల కావాల్సిన ఫలితాలకు సంబంధించిన పరీక్షలు పూర్తయి మూడు నెలలు దాటింది. ఫలితాల కోసం ఎదురుచూస్తున్న వారిలో డిగ్రీ రెండో సెమిస్టర్, నాలుగో సెమిస్టర్ రాసిన విద్యార్థులతోపాటు పీజీ ఆర్గానిక్ కెమిస్ట్రీ పరీక్ష రాసినవారు ఉన్నారు. ఆయా పరీక్షలను ఈ ఏడాది ఏప్రిల్ రెండు, మూడు వారాల్లో నిర్వహించారు. పరీక్షలు జరిగి దాదాపు మూడు నెలలు కావస్తోంది. అయితే, ఇప్పటివరకూ మూల్యాంకనం ప్రక్రియనే ప్రారంభించలేదని తెలుస్తోంది. అలాగే, దూరవిద్యా కేంద్రం పరిధిలో నిర్వహించే డిగ్రీ, పీజీ కోర్సులకు సంబంధించిన పరీక్షలను ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించారు. ఆయా కోర్సుల్లో చేరిన సుమారు 25 వేల మంది పేపర్లను మూల్యాంకనం చేయాల్సి ఉంది. నెలలు గడుస్తున్నా పరీక్ష ఫలితాలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. తాము రాసిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించామా?, లేదా?...అనే ఆందోళనతో పాటు పరీక్ష పత్రాలు భద్రంగా ఉన్నాయో

... మిగతా 6వ పేజీలో

ఉపాధ్యాయులకు హ్యాండ్ బుక్స్

- బోధనపై గైడ్ లైన్స్
- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాల పెంపుపై ప్రభుత్వం దృష్టి
- నేడు క్లస్టర్ల వారీగా ఉపాధ్యాయుల సమావేశాలు
- జిల్లా, మండల స్థాయిల్లో అకడమిక్ ఫోరాలు ఏర్పాటు



టీచర్లకు అందజేసిన హ్యాండ్ బుక్

విశాఖపట్నం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాల పెంపే లక్ష్యంగా విద్యా శాఖ ప్రణాళికలు రూపొందించింది. కొత్తగా వచ్చిన సాంకేతిక అంశాలను జోడించి వినూత్నంగా బోధన చేయడంపై దృష్టిసారించింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే దీనిపై ఫోకస్ పెట్టాలని నిర్ణయించిన ఉన్నతాధికారులు ఆ దిశగా జిల్లా విద్యాశాఖలకు మార్గదర్శకాలు విడుదల చేశారు. ఈ మేరకు అకడమిక్ పాలసీని రూపొందించిన విద్యా శాఖ, ఉపాధ్యాయులకు హ్యాండ్ బుక్స్ అందజేసింది. విద్యా సంవత్సరంలో ప్రతి తరగతికి సంబంధించి బోధించాల్సిన పాఠ్యాంశాలపై షెడ్యూల్ రూపొందించింది. ఇప్పటివరకూ ఉపాధ్యాయులే సొంతంగా లెసన్ ప్లాన్ రూపొందించుకుని, నోట్స్ రాసుకుని దాని ఆధారంగా బోధన చేస్తున్నారు. అయితే టీచర్లంతా లెసన్ ప్లాన్ రూపొందించడం లేదనే విమర్శలు ఉన్నాయి. దీనిని పరిగణనలోకి తీసుకున్న విద్యా శాఖ, ప్రతి సబ్జెక్టుకు సంబంధించి అన్ని అంశాలతో కూడిన హ్యాండ్ బుక్స్ ముద్రించి టీచర్లకు అందజేసింది. సిలబస్ మేరకు విద్యార్థులకు ఎలా బోధన చేయాలి?, పాఠాలు పిల్లలకు అర్థమయ్యేలా ఏమి చేయాలి?...అనే అంశాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. ఒక విధంగా చెప్పాలంటే కొత్తగా ఇచ్చిన హ్యాండ్ బుక్స్ టీచర్లకు కరదీపిక వంటిదని అడవివరం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇమంది పైడిరాజు అన్నారు. ఇది విద్యార్థులు, టీచర్లకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కాగా అకడమిక్ అంశాలపై పట్టు సాధించేందుకు అనువుగా ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా ఏర్పాటుచేసిన క్లస్టర్ సమావేశాలు శనివారం జరగనున్నాయి. జిల్లాలో ఏర్పాటుచేసిన 51 క్లస్టర్ పాఠశాలల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకూ సమావేశాలు నిర్వహించనున్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు నిర్వహించి, అనంతరం భోజనం పెట్టి ఇళ్లకు పంపించనున్నారు. జిల్లాలో 568 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి 51 క్లస్టర్లు ఏర్పాటుచేశారు. ప్రతి క్లస్టర్ పరిధిలో ఉన్నత, యూపీ, ప్రాథమిక పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఈ సమావేశాలకు హాజరుకావాలి. ఈ సమావేశాల్లో సబ్జెక్టు వారీగా టీచర్లు విడిపోయి ఒక్కొక్క గదిలో సమావేశం నిర్వహించి అకడమిక్ అంశాలపై చర్చించాలి. వచ్చే

... మిగతా 6వ పేజీలో

ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సుల కోసం రూ.12 కోట్లతో చార్జింగ్ స్టేషన్లు

- మొదటి దశలో గాజువాక, సింహాచలంలో ఏర్పాటు
- వంద బస్సులకు ఒకేసారి చార్జింగ్ చేసే వీలు



ద్వారకా బస్‌స్టేషన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): నగరంలో ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిక్ బస్సుల కోసం చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఆర్టీసీ విశాఖ రీజియన్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సింహాచలం, గాజువాక డిపోల పరిధిలో మొదటి దశలో రెండు స్టేషన్లను రూ.12 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసేందుకు ఈపీడీసీఎల్, ఆర్టీసీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అధికారులు అంచనాలు రూపొందించారు. ఈ మేరకు నివేదికను ఆర్టీసీ ప్రధాన కార్యాలయానికి పంపారు. గాజువాక సబ్‌స్టేషన్ నుంచి అక్కడి డిపో, సింహాచలం సబ్ స్టేషన్ నుంచి అక్కడి డిపోలకు ప్రత్యేక లైన్లు వేసేందుకు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు అంచనాలను నివేదికలో పొందుపరిచారు. ఉన్నతాధికారుల నుంచి ఆమోదం లభించిన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. మొదటి దశలో గాజువాక, సింహాచలం డిపోల పక్కన ఒక్కో చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో డిపోలో మొదటి దశ వంద బస్సులకు ఒకేసారి చార్జింగ్ చేసేందుకు వీలుగా పాయింట్లు ఏర్పాటు చేయనున్నారు.

పేదల ఇళ్ల నిర్మాణం వేగవంతం

- శ్రావణ మాసంలో గృహ ప్రవేశాలు
- జిల్లా 21,272 ఇళ్లు సిద్ధం



గృహప్రవేశాలకు సిద్ధంగా ఇళ్లు

విశాఖపట్నం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): పేదల ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడంపై ప్రభుత్వం దృష్టిసారించింది. జిల్లాలో ఇప్పటివరకూ పూర్తయిన 21,272 ఇళ్లను వచ్చే శ్రావణమాసంలో లబ్ధిదారులకు అందజేసి, వారితో గృహ ప్రవేశాలు చేయించాల్సిందిగా అధికారులను ఆదేశించింది. లబ్ధిదారులు సొంతంగా నిర్మించుకున్నవి, కాంట్రాక్టర్లు నిర్మించినవి కలిపి జిల్లాలో సుమారు 30 వేల ఇళ్ల వరకూ ఉన్నాయి.30వేల ఇళ్లకు చుట్టూ, లోపల ప్లాస్టరింగ్ పూర్తిచేశారు. జిల్లాలోని నాలుగు గ్రామీణ మండలాల్లో లబ్ధిదారులు స్వయంగా కొన్నింటిని నిర్మించుకున్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రూ.1.5 లక్షలు, ఉపాధి పథకం నిధులు రూ.30 వేలు వెరసి రూ.1.8 లక్షలకు తోడుగా సొంతంగా మరికొంత సొమ్ము వెచ్చించారు. కాగా నగర శివారు ప్రాంతాల్లో రూపొందించిన లేఅవుట్‌లలో సెంటు స్థలంలో నిర్మించిన ఇళ్లు కూడా కొన్ని పూర్తయ్యాయని, వాటిల్లో కూడా గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు చేస్తున్నామని హౌసింగ్ పీడీ సత్తిబాబు తెలిపారు. గృహ ప్రవేశాలు జరిగే కాలనీల్లో తాగునీరు, విద్యుత్ సదుపాయం కల్పించాలని ఆయా విభాగాలను కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిధర్ ప్రసాద్ ఆదేశించారన్నారు.

శాకాంబరిగా విజయదుర్గ అమ్మవారు



కొమ్మాది, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : సాయిరాం కాలనీలో విజయదుర్గ అమ్మవారిని ఆషాఢ మాసం మూడవ శుక్రవారం సందర్భంగా శాకాంబరిగా అలంకరించారు.తొలుత ఆలయ అర్చకుడు అమ్మవారికి వేకువ జామున ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. అనంతరం కూరగాయలు, పండ్లతో శాకాంబరిగా అలంకరించి భక్తులకు దర్శనాలు కల్పించారు. శనివారం ఉదయం వరకూ అమ్మవారు శాకాంబరి అలంకరణలో ఉంటారని ఆలయ .కమిటీ అధ్యక్షుడు కురుమోజు గోవిందరావు తెలిపారు.

అప్పన్నకు వైభవంగా ఆర్జిత సేవలు



సింహాచలం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి శుక్రవారం పలు ఆర్జిత సేవలను వైభవంగా నిర్వహించారు. వేకువజామున స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనరాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం నారసింహ సహస్రనామావళి పఠిస్తూ తులసీ దళాలతో అర్చన జరిపారు. తరువాత అదే వేదికపై నిత్య కల్యాణం నిర్వహించారు.

గీతంలో ప్రపంచ నైపుణ్య దినోత్సవం

సాగర్‌నగర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఔషధ రంగంలో వస్తున్న మార్పులు, పరిశోధనలపై ఆ విభాగం పరిశోధకుడు డాక్టర్ సాగర్ సుమన్ పాండా వివరించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. శ్రీనివాస్, డాక్టర్ జి. సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కుళాయి చుట్టూ అపరిశుభ్రత



కుళాయి పరిసర ప్రాంతంలో ఉన్న చెత్త

సింహాచలం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) :వరాహలక్ష్మీనృసింహస్వామి భక్తులకు సరైన తాగునీటి సదుపాయం కూడా లేదు. ప్రతి శుక్రవారం రాత్రి పెద్ద సంఖ్యలో భక్తులు కొండ దిగువకు చేరుకుంటారు. వారు రాత్రి అక్కడే బహిరంగ ప్రదేశాల్లో వంటావార్పు చేసుకుంటారు. తాగు నీటి కుళాయిల వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఆ నీరే పట్టుకుని అవసరాలు తీర్చుకుంటున్నారు. పాలకులు, అధికారులు స్పందించి కుళాయిల చుట్టూ ఉన్న చెత్తను తొలగించి, పరిసరాలను శుభ్రం చేయాలని పలువురు కోరుతున్నారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

పద్మనాభం రూరల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుత సీజన్‌లో ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని రేవిడి పీహెచ్‌సీ వైద్యాధికారిణి కె. లీలా ప్రసాద్ చెప్పారు. శుక్రవారం రేవిడి గ్రామంలో జరిగిన డ్రై డే- ఫ్రై డే కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఇళ్ల పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని, ఈ సీజన్‌లో డెంగీ జ్వరాలు వస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం పీహెచ్‌సీ సిబ్బంది వీధుల్లో కరపత్రాలు పంచారు.

సీసీ కాలువ పనులు పరిశీలన

పద్మనాభం రూరల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : పద్మనాభం జంక్షన్ నుంచి సచివాలయ భవనం వరకు మండల పరిషత్ నిధులు రూ. 3 లక్షలు, జిల్లా పరిషత్ నిధులు రూ. 3 లక్షలతో చేపడుతున్న సీసీ కాలువ పనులను ఎంపీడీఓ విజయ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పనుల్లో విధిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఇంజినీరింగ్ అధికారులను పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు.

నేడు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర

పద్మనాభం రూరల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : పద్మనాభంలో శనివారం ఉదయం 10.30 గంటలకు స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ విజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత గురించి పలు సూచనలు ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

బీమా చెక్కు అందజేత

ఆనందపురం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మామిడిలోవ గ్రామానికి చెందిన జి. సన్యాసప్పడు కుటుంబానికి స్థానిక ఎస్‌బీఐ అధికారులు శుక్రవారం ప్రమాద బీమా చెక్కును అందజేశారు. సన్యాసప్పడు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతని భార్య అప్పలకొండకు రూ. 10 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చిరంజీవి, వెంకటేశ్, స్వప్న. శ్రీనివాసరావు, సర్పంచ్ బలిరెడ్డి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ఆపస్ మండల నూతన కార్యవర్గం

పద్మనాభం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) మండల నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు గోపీనాథ్, రాష్ట్ర పరిశీలకుడు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు అవనాపు అరుణ్‌కుమార్ సమక్షంలో ఎన్నిక నిర్వహించి జంబో కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. మండల కమిటీ గౌరవ అధ్యక్షుడిగా చంద్రునాయుడు, అధ్యక్షుడిగా ఎల్. అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా ఎం. శంకరనారాయణ, కోశాధికారిగా ఆల్తి శ్రీనివాసరావు, మహిళా కన్వీనరుగా ఏ. శశికళ ఎన్నికయ్యారు. 9 మంది ఉపాధ్యక్షులు, 9 మంది కార్యదర్శులతో పాటు జిల్లా ఉపాధ్యక్షులుగా కె.మురళి, కె. శివ, టి. అప్పలనాయుడు, వి. సత్యనారాయణలను నియమించారు.



నూతనంగా ఎన్నికైన మండల కమిటీ సభ్యులు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే గంటా



ప్రసాద్‌కు నియామకపత్రం అందిస్తున్న మంత్రి రామానాయుడు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఏడాదిలో మంచి పాలన

- రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యం
- జగ్గమ్మ గెడ్డ రిజర్వాయర్‌ను అభివృద్ధి చేస్తాం
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు
- గిడిజాలలో 'సుపరిపాలనకు తొలి అడుగు'

ఆనందపురం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : కూటమి, వైసీపీ ప్రభుత్వాల మధ్య మొదటి ఏడాది పాలనను ప్రజలు బేరీజు వేసుకుని చూడాలని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన గిడిజాలలో జరిగిన సభలో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే తమ ప్రభుత్వం సామాజిక పింఛన్లు వెయ్యి రూపాయలు పెంచగా, వైసీపీ ప్రభుత్వం రూ. 250 మాత్రమే పెంచిందని గుర్తుచేశారు. రూ. 3 వేలుగా ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను తాము ఏకంగా రూ. 6 వేలు చేశామని, జగన్ ప్రభుత్వం పైసా కూడా పెంచలేదన్నారు. నెలకు మూడు వేల కోట్ల రూపాయల చొప్పున అయిదేళ్లలో రూ.1.80 లక్షల కోట్లు కేవలం పింఛన్లు రూపంలో అందించనున్నామని చెప్పారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ. 20 వేల చొప్పున భృతి ఇచ్చామన్నారు. ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం అమలు చేశామని, దీని ద్వారా 67 లక్షల మందికి లబ్ధి చేకూర్చామని చెప్పారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ముందుకు వెళ్తున్నామన్నారు. మండలంలోని జగ్గమ్మ గెడ్డ రిజర్వాయర్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల్లో చెప్పిన ప్రతి హామీని అమలు చేస్తుండడంతో ధైర్యంగా ప్రజల ముందుకు వెళ్లగలుగుతున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గిడిజాల పంచాయతీ మాజీ సర్పంచ్ కోరాడ రాము మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉన్న కోనేరు ట్యాంక్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందజేయాలని కోరారు. అనంతరం మంత్రి రామానాయుడు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం గురించి ప్రజలకు కరపత్రాలు పంచి వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, టీడీపీ మండల అధ్యక్షుడు తాత్రాజు అప్పారావు, గంట్రెడ్డి స్వామినాయుడు, బీఆర్‌బీ నాయుడు, అగరపు దేముడుబాబు, శ్రీకాంత్‌రాజు, కోరాడ వైకుంఠరావు, షిణగం రామకృష్ణ, బలిరెడ్డి మల్లికార్జునరావు, ఆబోతు అప్పలరాము, గంట్రెడ్డి రమేశ్, గొలగాని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌కు నియామకపత్రం

మధురవాడ : మధురవాడ పీఏసీఎస్ చైర్మన్‌గా నియమితులైన పోతిన ప్రసాద్‌కు రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో నియామకపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకటరావు, నాయకులు మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, నాగోతి సూర్యప్రకాశరావు, నాగోతి శివాజీ, పోతిన బాలాజీ, పిళ్లా రాము, నాగోతి సత్యనారాయణ, కానూరి అచ్చుతరావు, కలివేల్పు సూరిబాబు, బైపిల్లి పైడిరాజు, 8వ వార్డు కార్పొరేటర్ నొడగల అప్పారావు పాల్గొన్నారు.

భీమునిపట్నం : రాష్ట్రంలో యాదవుల ఉన్నతకు, మెరుగైన జీవన శైలికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉం దని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు గంటా నూకరాజు అన్నారు. గొల్లలపాలెంలో జరిగిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచి, ఏడాదిలో ప్రభుత్వం యాదవులకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. సీఎం చంద్రబాబునాయుడు అన్ని సామాజికవర్గాలకు సమన్యాయం చేసే విధంగా అడుగులు వేస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా యాదవులకు గొర్రెలు, ఆవులు, మేకలు పెంపకానికి బీసీ సబ్‌ప్లాన్ ద్వారా నిధులు కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్‌కుమార్, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, వియ్యపు పోతురాజు, నెక్కెళ్ల వెంకటరావు, జలగడుగుల మురళి, కుప్పిల గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు



సింహాచలం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : సింహాచలం దేవస్థానం అనువంశిక ధర్మకర్త,గోవా గవర్నర్ పూసపాటి అశోక్‌గజపతిరాజు, ఆయన సతీమణి సునీలా గజపతి, విజయనగరం ఎమ్మెల్యే అతిథి విజయలక్ష్మీ గజపతి, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వరాహలక్ష్మీనృసింహస్వామిని శుక్రవారం దర్శించుకున్నారు. వారికి ఈఓ వేంద్ర త్రినాథరావు, ఏఈఓ తిరుమలేశ్వరరావు, డిప్యూటీ ఈఓ సింగం రాధ ఆహ్వానం పలికారు. కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్న ప్రముఖుల గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారి దర్శనం తరువాత పండితులు ఆశీర్వచనాలీయగా, అధికారులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

అశోక్‌కు ముత్తంశెట్టి అభినందనలు

గోవా గవర్నర్ అశోక్‌గజపతిరాజును రాష్ట్ర మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అభినందించారు. స్వామివారి దర్శనానికి వచ్చిన అశోక్‌ను ముత్తంశెట్టి ఆలయంలో కలిసి శాలువ కప్పి సత్కరించారు.

గాయత్రినగర్‌లో అధికారుల పర్యటన



కాలనీలో పర్యటిస్తున్న అధికారులు

కొమ్మాది, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎంహెచ్‌ఓ నరేశ్‌కుమార్ తెలిపారు. పీఎంపాలెంలోని గాయత్రినగర్‌లో అతిసార ప్రబలడంతో ఆయన జోన్-2 జడ్సీ కనకమహాలక్ష్మి, ఏఎంహెచ్‌ఓ డాక్టర్ కిశోర్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరి చేరవని చెప్పారు. అతిసార బారిన పడిన ఎనిమిది మందిలో ఏడుగురి ఆరోగ్యం మెరుగుపడిందని, ఒకరు కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. కాగా కాలనీలో పలుచోట్ల చెత్త పేరుకుపోవడంతో పారిశుధ్య సిబ్బందిపై అధికారులు మండిపడ్డారు. త్వరగా చెత్తను తొలగించాలని ఆదేశించారు. అలాగే ఆరో వార్డు టీడీపీ నాయకుడు గరే గురునాథ్ కూడా కాలనీలో పర్యటించి అతిసార బారినపడిన వారితో మాట్లాడారు. ఆయనతో పాటు రెడ్డి సత్యనారాయణ ఉన్నారు.



శిక్షణలో పాల్గొన్న రిజర్వు పోలీసు సిబ్బంది

నేరాల నియంత్రణలో డ్రోన్ల కీలక పాత్ర

- అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

ఎండాడ, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : నేరాల నియంత్రణలో డ్రోన్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. కైలాసగిరి ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసు మైదానంలో 25 మంది సిబ్బందికి జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణపై మూడు రోజుల పాటు జరిగే శిక్షణ శుక్రవారం నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధులను మరింత సమర్థంగా నిర్వహించేందుకు డ్రోన్ టెక్నాలజీ అవసరమన్నారు. అసాంఘిక శక్తులను నియంత్రించేందుకు డ్రోన్లను విస్తృతంగా వినియోగించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్‌స్పెక్టర్ బెండి వెంకట్రావు, ఐటీ కోర్ ఎస్‌ఐ సురేశ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

భీమిలి పశు వైద్య సిబ్బంది నిర్లక్ష్యం

సాగర్‌నగర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : భీమిలి పశు వైద్య సిబ్బంది నిర్లక్ష్యానికి ఓ ఆవు దూడ మృతి చెందింది. రామానాయుడు స్టూడియో సమీపంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. జువెల్ అపార్టుమెంట్ వద్ద గురువారం రాత్రి నుంచి ఓ ఆవు ప్రసవ వేదనతో తీవ్ర ఇబ్బందులకు గురైంది. శుక్రవారం మధ్యాహ్నం గర్భంలో దూడ మృతి చెందడంతో ఆవు సొమ్మసిల్లింది. అర్ధరాత్రి నుంచి ఆవుకు వైద్యం అందించేందుకు అపార్టుమెంటు వాసులు శతవిధాలా ప్రయత్నించారు. తొలుత 1962 కాల్ సెంటర్‌కు సమాచారం ఇవ్వగా సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. భీమిలి పశువుల ఆస్పత్రి వైద్యురాలు అనూష ఆవుకు చికిత్స అందించడానికి కాసేపు వస్తానని, కాసేపు రానని కాలయాపన చేశారు.తరువాత భీమిలి పశువుల ఆస్పత్రికి ఫోన్ చేస్తే ఆవు ఉన్న ప్రాంతం తమ పరిధిలోకి రాదని అక్కడి సిబ్బంది తెలిపారు. తాళ్లవలస ఆస్పత్రికి ఫోన్ చేయగా డాక్టర్ గణేశ్ సంఘటనా స్థలానికి వచ్చి ఆవుకు వైద్యం చేశారు. మూగజీవుల పట్ల కనికరం చూపని వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

స్మార్ట్ మీటర్లతో ప్రజలపై ఆర్థిక భారం : సీపీఐ

కొమ్మాది, జూలై 18 (ఆంధ్రజ్యోతి) :విద్యుత్ స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారని, ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మారికవలస, శారదానగర్‌లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకుడు అప్పలరాజు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు మాట మార్చడం సరికాదన్నారు. ముఖ్యంగా స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు ప్రయత్నించడం దుర్మార్గమన్నారు.ప్రజలంతా స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భారతి, కొండమ్మ, సుజాత, ఈశ్వరరావు పాల్గొన్నారు.

తగరపువలస : స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు రెండో వార్డు పరిధిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జోన్ కమిటీ సహాయ కార్యదర్శి అప్పలనాయుడు మాట్లాడుతూ స్మార్ట్‌మీటర్ల వల్ల సామాన్యులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. ఇప్పటికే కరెంట్ చార్జీలు, గ్యాస్, నిత్యావసర సరకుల ధరలు పెరగడంతో మధ్య తరగతి ప్రజలు బతకలేని స్థితిలో ఉన్నారని, స్మార్ట్ మీటర్ల వల్ల మరింత భారం పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు నేలతి రాము, నాయకులు రీసు నరసింగరావు, రీసు చిన్నారావు, పోలమ్మ, కొండమ్మ పాల్గొన్నారు.



రెండో వార్డులో నాయకుల ర్యాలీ

సమస్యల పరిష్కారానికి డీఎంహెచ్‌ఓ హామీ

సీతమ్మధార, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి తన కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. జగదీశ్వరరావు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆశా కార్యకర్తల నుంచి వినతులు తీసుకొని తన స్థాయిలో ఉన్నవాటిని త్వరలోనే పరిష్కరిస్తానన్నారు. రాష్ట్రస్థాయిలో పరిష్కరించాల్సిన వాటిని ఉన్నతాధికారులకు పంపిస్తామని ఆయన తెలిపారు. ఆశా వర్కర్లు పనిచేసే చోట ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో గ్రీవెన్స్ సమావేశాన్ని మూడు నెలలకు ఒకసారి నిర్వహించి వెంటనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు.



డాక్టర్ జగదీశ్వరరావుకి వినతిపత్రం ఇస్తున్న ఆశా కార్యకర్తలు

కేకే లైన్‌లో రైళ్ల గమ్యాల కుదింపు

విశాఖపట్నం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): కేకే లైనులో పలు రైళ్ల పాక్షిక రద్దు, గమ్యాల కుదింపు కొనసాగుతున్నాయి. సాంకేతిక కారణాలతో రైళ్ల రాకపోకలకు అంతరాయం నెలకొన్న నేపథ్యంలో ఈ నెల 19 నుంచి 24 వరకు కిరండూల్ రైళ్లతోపాటు హిరాకుడ్, సమలేశ్వర్, ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను పాక్షిక రద్దు చేయడంతోపాటు కొరాపుట్ వరకే నడిపిస్తామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. విశాఖ-కిరండూల్-విశాఖ రాత్రి ఎక్స్‌ప్రెస్ (18515) ఈ నెల 19 నుంచి 22 వరకు విశాఖ-కొరాపుట్, తిరుగు ప్రయాణంలో ఇదే ఎక్స్‌ప్రెస్ (18516) ఈ నెల 20 నుంచి 23 మధ్య కొరాపుట్-విశాఖ మధ్య మాత్రమే తిరుగుతాయి. కొరాపుట్-కిరండూల్ మధ్య రాకపోకలు రద్దు చేశారు. అలాగే విశాఖ-కిరండూల్ పాసింజర్ (58501) ఈ నెల 19, 20 తేదీల్లో విశాఖ-కొరాపుట్ మధ్య, తిరుగు ప్రయాణంలో కిరండూల్-విశాఖ పాసింజర్ (58502) ఇదే తేదీల్లో కొరాపుట్-విశాఖ మధ్య మాత్రమే తిరుగుతాయి. హౌరా-జగదల్‌పూర్ సమలేశ్వర్ ఎక్స్‌ప్రెస్ (18005) ఈ నెల 19 నుంచి 22 వరకు హౌరా-కొరాపుట్ మధ్య, తిరుగు ప్రయాణంలో జగదల్‌పూర్-హౌరా ఎక్స్‌ప్రెస్ (18006) ఈ నెల 20 నుంచి 24 వరకు కొరాపుట్-హౌరా మధ్య నడుస్తాయి. ఈ సర్వీసులకు కొరాపుట్-జగదల్‌పూర్ మధ్య రాకపోకలను రద్దు చేశారు. రౌర్కెలా-జగదల్‌పూర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (18107) ఈ నెల 19 నుంచి 22 వరకు రౌర్కెలా-కొరాపుట్ మధ్య, తిరుగు ప్రయాణంలో జగదల్‌పూర్-రౌర్కెలా (18108) ఈనెల 19 నుంచి 23 వరకు కొరాపుట్-రౌర్కెలా మధ్య మాత్రమే నడుస్తాయి. ఇక భువనేశ్వర్-జగదల్‌పూర్ హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్ (18447) ఈ నెల 19 నుంచి 22 వరకు భువనేశ్వర్-కొరాపుట్ మధ్య, తిరుగు ప్రయాణంలో జగదల్‌పూర్-భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్ (18448) ఈ నెల 19 నుంచి 23 వరకు కొరాపుట్- భువనేశ్వర్ మధ్య మాత్రమే నడుస్తాయని డీసీఎం పేర్కొన్నారు.



తుమురుగెడ్డ జలాశయం

'తుమురుగెడ్డ' అభివృద్ధిపై నిర్లక్ష్యం

- జలాశయానికి ఏళ్ల తరబడి మరమ్మతులు కరువు
- పూడికలు తీయకపోవడంతో తగ్గిన నీటి నిల్వ సామర్థ్యం

కొమ్మాది, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ ఆరో వార్డులోని పీఎంపాలెం ఆఖరి బస్టాప్ నుంచి కంబాలకొండ అభయారణ్యం ప్రదేశంలో ఉన్న తుమురుగెడ్డ జలాశయం ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోవడం లేదు. సుమారు వంద హెక్టార్లలో ఈ జలాశయం విస్తరించి ఉంది. వర్షాకాలంలో కొండలపై నుంచి వచ్చే నీటితో జలాశయం నిండుకుండను తలపిస్తుంది. రిజర్వాయర్‌లో నీరు నిల్వ కావడంతో పీఎంపాలెం పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు సమృద్ధిగా ఉంటున్నాయి. వేసవిలో నీటి మట్టం తగ్గే కొద్దీ ఆయా కాలనీల్లో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. 1972లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో విశాఖ-2 పరిధిలో ఉన్న ఈ ప్రాంతానికి పోతిన సన్యాసిరావు ఎమ్మెల్యేగా ఉండేవారు. అప్పట్లో ప్రజల కోరిక మేరకు రూ. 10 లక్షలతో తుమురు గెడ్డను స్థానిక సాగు, తాగునీటి వనరుగా మార్చాలని ప్రతిపాదనలు చేసి పనులు చేపట్టారు. కానీ ఇంజనీరింగ్ అధికారులు సాంకేతిక లోపాల వల్ల రిజర్వాయర్‌లోని నీరు భూమిలోకి వేగంగా ఇంకిపోయేది. 1996-97లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హయాంలో గెడ్డను పునర్నిర్మించే పనులు చేపట్టారు. జలాశయాన్ని లోతట్టుగా తవ్వి, ఒకపక్క రాతికట్టు కట్టారు. అలాగే దిగువ ప్రాంతాలకు నీటిని వదిలేందుకు గుండ్రని వరలతో బావి మాదిరిగా కంట్రోల్ రెగ్యులేటర్ ఏర్పాటు చేశారు. అయితే ఈ పనులు అరకొరగా చేయడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రిజర్వాయర్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందలేదు. జలాశయాన్ని జల వనరుగా అభివృద్ధి చేయాలని ఎప్పటి నుంచో స్థానికులు పాలకులు, అధికారులను కోరుతున్నా..ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం జలాశయం ప్రాధాన్యతను గుర్తించి, అభివృద్ధి చేస్తే 5, 6, 7, 8 వార్డుల్లో ప్రజల తాగునీటి అవసరాలు తీరుతాయి. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన రాతి కట్టు

బదిలీ అయినా.. పాత పాఠశాలల్లోనే విధులు

భీమునిపట్నం (రూరల్), జూలై 18 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా బదిలీ అయిన ఉపాధ్యాయులంతా కొత్త స్థానాల్లో చేరిపోయారు. కానీ జిల్లాలో హిందీ ఉపాధ్యాయులు మాత్రం బదిలీ జరిగి కొత్త పాఠశాలలు ఎలాట్ అయినప్పటికీ తాము గతంలో పనిచేసిన పాఠశాలల్లోనే ఉన్నారు. పేరుకు బదిలీ జరిగింది కానీ తమ స్థానాలు మాత్రం మారలేదని వారు ఆవేదన చెందుతున్నారు. బదిలీల కౌన్సెలింగ్‌లో 183 మంది హిందీ ఉపాధ్యాయులు వివిధ ఉన్నత పాఠశాలల నుంచి దరఖాస్తు చేసుకున్నారు. 136 మందికి వారు కోరుకున్న చోటకు బదిలీలు జరిగాయి. ఉత్తర్వులు కూడా ఆన్‌లైన్‌లో జనరేట్ అయ్యాయి. కానీ వారంతా బదిలీలు అయిన కొత్త పాఠశాలల్లో చేరి మళ్లీ పాత పాఠశాలలకు వచ్చేశారు. మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న వీరిలో చాలా మంది పదవీ విరమణకు దగ్గరగా ఉన్నారు. కొందరు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారు. కోరుకున్న ప్రాంతాలకు బదిలీ కావడంతో ఎంతో ఆనందించారు. అయితే వారి పాఠశాలల్లో హిందీ బోధించే వారు బదిలీ అయిపోతే హిందీ బోధనకు ఇబ్బంది వస్తుందని ప్రత్యామ్నాయం వచ్చేవరకు పాత పాఠశాలలోనే పనిచేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వారంతా బదిలీ అయిన కొత్త పాఠశాలల్లో జీతాలు తీసుకుంటున్నా.. గతంలో పని చేసిన పాత పాఠశాలల్లోనే విధులు నిర్వర్తిస్తున్నారు. కాగా కొత్త డీఎస్సీ ద్వారా 23 హిందీ పోస్టులు మాత్రమే భర్తీ కానున్నాయి. దీంతో మిగిలిన వారి పరిస్థితి ఏమిటన్నది తెలియడం లేదు. వారి స్థానంలో వలంటీర్లను నియమించి తమను బదిలీ అయిన చోటకు పంపించాలని హిందీ ఉపాధ్యాయులు కోరుతున్నారు.

పరీక్ష ఫలితాల వెల్లడిలో జాప్యం

... 5వ పేజీ తరువాయి

లేదో అన్న భయం కూడా విద్యార్థులను వెంటాడుతోంది.

అధికారులు దృష్టిసారిస్తారా.?

పరీక్ష ఫలితాల వెల్లడిలో జాప్యానికి గల కారణాలను అధికారులు వెల్లడించడం లేదు. లక్షల్లో పేపర్లు మూల్యాంకనం చేయాల్సి ఉంది. ఇప్పటికిప్పుడు ఈ ప్రక్రియను ప్రారంభించినా రెండు, మూడు నెలలు పట్టే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ విషయమై వైస్ చాన్సలర్, ఇతర అధికారులకు శనివారం వినతిపత్రం సమర్పించేందుకు విద్యార్థి సంఘాలకు చెందిన ప్రతినిధులు సిద్ధమవుతున్నారు.

ఉపాధ్యాయులకు హ్యాండ్ బుక్స్

... 5వ పేజీ తరువాయి

సమావేశంలోగా అంటే దాదాపు నెల రోజుల వరకు విద్యార్థులకు బోధన చేయాల్సిన అంశాలపై చర్చించాలి. ప్రతి సబ్జెక్టుకు సీనియర్ టీచర్‌ను రీసోర్స్ పర్సన్‌గా నియమించారు. విద్యార్థుల సామర్థ్యాల పెంపుతోపాటు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు దీటుగా తయారు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా టీచర్లు అభిప్రాయపడుతున్నారు. కాగా కొత్తగా జిల్లా, మండల స్థాయిల్లో అకడమిక్ ఫోరం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. విద్యార్థులు, పాఠశాల అభివృద్ధిపై ఫోకస్ పెట్టేందుకు ఈ ఫోరాలు ఏర్పాటుచేస్తున్నట్టు అధికారులు తెలిపారు.

ఎంవీపీ సర్కిల్ అభివృద్ధిపై ఇంత నిర్లక్ష్యమా?

- ఇతర ప్రాంతాల్లో కూడళ్లు స్మార్ట్ సిటీ నిధులతో సుందరీకరణ
- ఈ సర్కిల్‌ను ఎవరూ పట్టించుకోని పరిస్థితి
- జంక్షన్‌లో విగ్రహం ఏర్పాటుపై రెండు వర్గాల భిన్న వాదనలు
- ఎందుకొచ్చిన సమస్య అంటూ అభివృద్ధిని పట్టించుకోని అధికారులు



ఆధునీకరణకు నోచుకోని ఎంవీపీ సర్కిల్



అధ్వానంగా ఉన్న సర్కిల్ లోపలి ప్రాంతం

ఎంవీపీ కాలనీ, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ సర్కిల్ అంటే డీఆర్‌డీఏ సమీపంలో ఉన్నదే. మిగిలినవన్నీ తర్వాత అభివృద్ధి చేసిన సర్కిళ్లు. దశాబ్దాల క్రితం నుంచి ఉన్న ఈ సర్కిల్ అభివృద్ధి పట్ల అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని అస్సలు పట్టించుకోవడం లేదు. ఇటీవల నగరంలోని అనేక కూడళ్లు స్మార్ట్ సిటీ నిధులతో ఆధునీకీకరిస్తున్నారు. ఒక్కో సర్కిల్‌కు రూ.కోట్లు వెచ్చిస్తున్నారు. వాటర్ ఫౌంటెన్లు, విద్యుత్తు దీపాలతో అలంకరిస్తున్నారు. ఇదే కాలనీలోని టీటీడీ కల్యాణ మండపం వద్ద ఉన్న సర్కిల్‌ను అభివృద్ధి చేసి, మధ్యలో గోవింద నామాలను ఏర్పాటు చేసి, ఆకర్షణీయంగా తయారు చేశారు. అలాగే ఏఎస్ రాజా కూడలి వద్ద సర్కిల్‌లో అళ్వార్‌దాస్ విగ్రహాన్ని పెట్టి, వాటర్ ఫౌంటెన్లు, విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేశారు. డీఆర్‌డీఏ కూడలి సర్కిల్ తర్వాత వచ్చిన వాటినే ఇప్పుడు తాజాగా అభివృద్ధి చేశారు. కానీ పాత సర్కిల్ విషయంలో ఎందుకు శ్రద్ధ తీసుకోవడం లేదంటే సమాధానం లేదు.

విగ్రహం ఏర్పాటులో పితలాటకం

ఈ సర్కిల్‌ను అభివృద్ధి చేయడానికి గతంలో అధికారులు ప్రయత్నించినప్పటికీ కొందరు పితలాటకం పెట్టినట్టు తెలుస్తోంది. ఇక్కడ సర్కిల్ వద్ద ఎప్పటికప్పుడు తెలుగుదేశానికి చెందిన భారీ ఫ్లెక్సీలు వెలుస్తుంటాయి. ఒక విధంగా ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించే విధంగా ఇక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినా, అభ్యంతర పెట్టడానికి స్థానికులు వెనుకాడుతుంటారు. ఈ నేపథ్యంలో ఈ సర్కిల్‌లో మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత ఎన్టీఆర్ విగ్రహం పెట్టాలనే ఆలోచన తెలుగుదేశం శ్రేణుల్లో ఉంది. ఈ ప్రాంతంలో కొద్ది దూరంలో వాసవానిపాలెం ఉంది. ఇక్కడ మత్స్యకారుల జనాభా ఎక్కువ.

అలాగే మరో పక్క యాదవుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. ఆ వర్గం ఈ సర్కిల్‌లో తమ ఆరాధ్యదైవం విగ్రహాన్ని పెట్టాలని యోచిస్తోంది. ఈ విషయంలో వర్గ విభేదాలు తలెత్తే పరిస్థితి ఉండటం, ఓ వర్గం ఎన్టీఆర్ విగ్రహం పెట్టాలని భావించడం వంటి పరిణామాల మధ్య తామెందుకు మధ్యలో బాధితులం కావాలనే ఆలోచనతో అధికారులు పట్టించుకోవడం మానేశారని తెలుస్తోంది. ఇదే సమస్యతో ఈ సర్కిల్‌ను ఏళ్ల తరబడి ఇలానే వదిలేసినట్టు ఈ ప్రాంతీయులు చెబుతున్నారు.

ఢిల్లీలో స్వచ్ఛ అవార్డు స్వీకరించి నగరానికి చేరుకున్న మేయర్

- ఘన స్వాగతం పలికిన జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు



మేయర్ పీలా శ్రీనివాసరావుకు స్వాగతం పలుకుతున్న అధికారులు, ఉద్యోగులు

వెంకోజీపాలెం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛ సర్వేక్షణ్-2024కు సంబంధించి సఫాయిమిత్ర సురక్షిత్ షహర్ ప్రత్యేక కేటగిరిలో జీవీఎంసీకి లభించిన ప్రథమ స్థానం పురస్కారాన్ని ఢిల్లీలో స్వీకరించి శుక్రవారం నగరానికి విచ్చేసిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్-2024కు సంబంధించి సఫాయిమిత్ర సురక్షిత్ షహర్ ప్రత్యేక కేటగిరిలో జీవీఎంసీ ప్రథమ స్థానం అవార్డును పొందిందని, ఇది విశాఖ నగరానికి ఒక మంచి గౌరవం అని, ఇందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ హరేంద్రప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జీవీఎంసీ ఉన్నతాధికారులు, ప్రజా ఆరోగ్య అధికారులు ముఖ్యంగా పారిశుధ్య కార్మికులు, ప్రజల సహకారం సమష్టి కృషితోనే ఈ అవార్డు జీవీఎంసీకి దక్కిందని పేర్కొన్నారు. ఇదే కృషితో 2025 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో దేశంలోనే ప్రథమ స్థానం సాధించేందుకు మరింత కృషి చేయాలని అధికారులు, ఉద్యోగులకు నగర మేయర్ ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ, ప్రధాన ఇంజనీర్ పల్లంరాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్‌రావు, ప్రధాన వైద్యాధికారి ఈఎస్వీ నరేష్‌కుమార్, డీసీఆర్ ఎస్.శ్రీనివాస్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి, కార్యదర్శి బీవీ రమణ, ఇతర జీవీఎంసీ అధికారులు, ఇంజనీర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కృష్ణా కళాశాలను సందర్శించిన ఆర్డేడీ కృష్ణాజీ

మద్దిలపాలెం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను శుక్రవారం జోన్-1, జోన్-2 ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి పీవీ కృష్ణాజీ సందర్శించారు. కళాశాలలోని సౌకర్యాలు, తరగతి గదులు, అధ్యాపకులు అనుసరిస్తున్న బోధన పద్ధతులు పరిశీలించారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సమయానికి విధులకు హాజరై విద్యార్థులకు చక్కని బోధన అందించి భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆర్జేడీని కళాశాల సిబ్బంది సన్మానించారు.

కూటమి పాలనపై ప్రజా స్పందన భేష్

- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



22వ వార్డులో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

మద్దిలపాలెం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పాలనకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తోందని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పేర్కొన్నారు. జీవీఎంసీ 22వ వార్డులో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల యోగాక్షేమాలు తెలుసుకుంటున్నామన్నారు.

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఇప్పటికే చాలా అమలు చేశామని మిగిలిన హామీలు త్వరలోనే అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కూటమి పాలన సాగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు నాయకులు బొట్టా వెంకటరమణ, దువ్వి స్వామి, ఒమ్మి అప్పారావు, రాజకుమార్, డేవిడ్, డొక్కరి శ్రీనివాస్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ, జూలై 18(ఆంధ్రజ్యోతి) : ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతామని ఎమ్మెల్యే వెలగపూడి రామకృ ష్ణ బాబు స్పష్టం చేశారు. జీవీఎంసీ 10వ వార్డులో కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు విన్నారు. స్థానిక సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు ఇన్‌చార్జి మద్దిర రాజశేఖర్, టీడీపీ 10వ వార్డు అధ్యక్షుడు గాడు అప్పలనాయడు, బీజేపీ 10వ వార్డు అధ్యక్షుడు దొంతల రమణ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు, కాలువల నిర్మాణానికి శంకుస్థాపన



రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 12వ వార్డులో గల కనక దుర్గానగర్ న్యూ అంబేడ్కర్ నగర్‌లో సుమారు రూ.30 లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు, కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వార్డులోని అన్ని వీధుల్లో ఉన్న తారు రోడ్లు శిథిలావస్థకు చేరాయని, వాటి స్థానంలో త్వరలో సిమెంటు రోడ్లు వేయనున్నట్టు తెలిపారు. అలాగే కొండవాలు ప్రాంతంలో సుమారు రూ.30 కోట్లతో రిటర్నింగ్ వాల్స్, రోడ్డులు, మంచి నీటి పైలట్ ప్రాజెక్టులు పనుల చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, జీవీఎంసీ ఎస్ఈ కృష్ణారావు, ఈఈ శాంతిరాజు, డీఈ వెంకటరావు, టీడీపీ 12వ వార్డు ఇన్‌చార్జి ఒమ్మి అప్పలరాజు, అధ్యక్షుడు గాడి సత్యం, పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి పోలారావు, పార్లమెంటరీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, దువ్వి సంతోష్, బసవ దేవుళ్లు, జనసేన నాయకులు పొట్టి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ సీపీఎం ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నేతలు

ఆరిలోవ, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ స్థానిక రవీంద్రనగర్, ఐజీ నగర్, వివేకానందనగర్ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం సీపీఎం ఆరిలోవ కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు వి.నరేంద్రకుమార్ మాట్లాడుతూ పాత విద్యుత్ మీటర్లు పని చేస్తుండగా, అదానీకి ఆర్థిక ప్రయోజనాలు సమకూర్చేందుకు స్మార్ట్ మీటర్లు బిగించడం, ఆ ఆర్థిక భారాన్ని వినియోగదారులపై మోపడం అన్యాయమన్నారు. ఇప్పటి వరకూ నెల అంతా విద్యుత్ వాడితే ఆ ఉపయోగించిన కరెంట్ రీడింగ్ తీసి బిల్లు ఇవ్వడం, పది రోజుల్లో బిల్లు కట్టే అవకాశం ఉండేదన్నారు. కానీ, స్మార్ మీటర్ వస్తే సెల్‌ఫోన్ మాదిరిగానే ముందుగా రీ-చార్జ్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. డబ్బులు అయిపోతే వెంటనే విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. మరో పక్క సాయంత్రం ఆరు గంటల నుంచి 10 గంటల వరకు కరెంట్ ఎక్కువగా వినియోగించే సమయంలో యూనిట్ చార్జీలను పెంచుతున్నారని, దీనివల్ల విద్యుత్ బిల్లు పెరుగుతుందన్నారు. ఇలాంటి అనేక ఇబ్బందులకు గురి చేసే స్మార్ట్ మీటర్లు వద్దే వద్దు అన్నారు. స్మార్ట్ మీర్లు ఇంట్లో బిగించేందుకు వస్తే ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జోన్ నాయకులు పి.వెంకటరావు, తులసీరామ్, కె.కుమారి, డి.నాగరాజు, పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కెమికల్ ఇంజనీరింగ్ బోర్డు ఆఫ్ స్టడీస్

చైర్మన్‌గా చిట్టిబాబు



ఏయూ వీసీ రాజశేఖర్ నుంచి నియామక పత్రం అందుకుంటున్న వీసీ

వెంకోజీపాలెం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : ఏయూ ఇంజనీరింగ్ కళాశాల కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు ఎన్.చిట్టిబాబు బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను ఏయూ ఉపకులపతి జీపీ రాజశేఖర్ నుంచి ఆయన స్వీకరించారు. ఆచార్య కేవీ రమేష్ నుంచి చిట్టిబాబు బాధ్యతలను స్వీకరిస్తారు. ఈ సందర్భంగా ఆయనను ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు అభినందించారు.

పకడ్బందీగా తలసేమియా రన్

- ఏర్పాట్లపై శాప్ చైర్మన్ రవినాయుడు,
- వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ సమీక్ష

సిరిపురం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : తలసేమియా రన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శాప్ చైర్మన్ రవినాయుడు కోరారు. విశాఖ ఆర్కే బీచ్‌రోడ్డులో ఈ నెల 19న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరీ ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల సహాయార్థం చేపడుతున్న తలసేమియా రన్, మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్ల నిర్వహణపై శాప్ చైర్మన్ రవినాయుడు, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్, ఎన్టీఆర్ ట్రస్ట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అడుసుపల్లె గోపి వీఎంఆర్డీఏ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీరు, మెడికల్, అంబులెన్స్, సెక్యూరిటీ, పార్కింగ్, స్టాల్స్, ట్రాఫిక్, కంట్రోల్ రూమ్‌లను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. అవసరమైతే స్వచ్ఛంధ సంఘాలను సమన్వయం చేసుకోవాలన్నారు. ట్రస్టు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గోపి మాట్లాడుతూ రన్ ప్రారంభం నుంచి ముగింపు వరకు పక్కా నిఘాతో పర్యవేక్షించాలన్నారు. వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ ఎలాంటి అవంతరాలు తలెత్తకుండా ప్రతి పాయింట్ దగ్గర వలంటీర్లు జాగ్రత్త విధులు నిర్వహించాలన్నారు. ఈ సమీక్షలో శాప్ డైరెక్టర్లు పీబీవీఎస్ఎన్ బుచ్చిరాజు, ఎండీ రమేష్‌కుమార్, వైజాగ్ వాలంటీర్స్ ఫౌండర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ పార్కు స్థలాలు ప్రైవేటుపరం

- ఇష్టానుసారంగా టీడీఆర్‌లు జారీ
- వివరాలు అడిగినా ఇవ్వని అధికారులు
- జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఆరోపణ



విలేకరులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ మూర్తియాదవ్

సిరిపురం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : నగరంలో జీవీఎంసీ పార్కు స్థలాలు ప్రైవేట్‌పరం, భూ మార్పిడి ప్రక్రియ జోరుగా జరుగుతోందని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ విమర్శించారు. శుక్రవారం ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బటర్ ఫ్లై పార్క్ స్థల మార్పిడిలో వైసీపీకి చెందిన మాజీ మంత్రి అనుచరులు ఉన్నారని ఆరోపించారు. అలాగే నరవలో ఉన్న పార్కు స్థలాన్ని సైతం గతంలోని వైసీపీ మాజీ ఎమ్మెల్యే అనుచరులు కాజేయాలని ప్రయత్నించారన్నారు. ప్రస్తుత కూటమి ఎమ్మెల్యే కృషితో ఈ పార్కు స్థలానికి భూ మార్పిడి జరిగిందన్నారు. నగరంలోని ఓ ఎమ్మెల్యే వైఖరిని ఆయన తప్పుపట్టారు. గత వైసీపీ ప్రభుత్వంలో భారీగా టీడీఆర్ కుంభకోణం జరిగిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ఆగడాలు ఆగడం లేదన్నారు. ఇచ్చిన వాటికే మళ్లీ మళ్లీ టీడీఆర్‌లు ఇస్తున్నారన్నారు. విశాఖలో పేకర్ లే అవుట్ స్థలం కొట్టేయడానికి మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కుట్ర పన్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా ఈ స్థలాన్ని కొందరు కొట్టేయాలని చూస్తున్నారన్నారు. శ్మశానాలకు కూడా టీడీఆర్‌లు పెట్టేశారని అసహనం వ్యక్తం చేశారు. టీడీఆర్ వివరాలు వెబ్‌సైట్‌లో కూడా పెట్టడం లేదన్నారు. వెబ్‌సైట్ ఓపెన్ కావడం లేదని, జీవీఎంసీ అధికారులను అడిగినా టీడీఆర్ వివరాలు ఇవ్వడం లేదంటున్నారన్నారు. టీడీఆర్ కుంభకోణంపై సీఎం, డెప్యూటీ సీఎం, మంత్రి నారాయణ దృష్టి పెట్టాలని కోరారు. కొంత మంది కూటమి నేతలు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని, కొత్త టీడీఆర్ ప్రతిపాదనలు నిలిపి వేయాలని కోరారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు విద్యార్థినుల శుభాకాంక్షలు



మాధవ్‌ను కలిసి అభినందనలు తెలుపుతున్న విద్యార్థినులు

పెదవాల్తేరు, జూలై 18 (ఆంధ్రజ్యోతి)బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన పీవీఎన్ మాధవ్‌కు శుభాకాంక్షలు తెలపడానికి గాజువాక షీలానగర్ నర్సింగ్ విద్యార్థినులు వందలాది మంది శుక్రవారం నగర బీజేపీ కార్యాలయానికి చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా గాయకుడు దేవిశ్రీ భేటీ..

ఎంవీపీ కాలనీ, జూలై 18 (ఆంధ్రజ్యోతి) బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌ను ప్రజా గాయకుడు మజ్జి దేవిశ్రీ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గ్రామీణ ప్రజల సమస్యలు, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంత సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్టు దేవిశ్రీ తెలిపారు. ప్రజా సమస్యలపై తన గళం ద్వారా సమస్యలను వినిపించడమే కాకుండా సామాజిక బాధ్యతగా పీవీఎన్ మాధవ్‌ను కలసినట్టు ఆయన తెలిపారు.



మాధవ్‌ను కలిసిన ప్రజా గాయకుడు మజ్జి దేవిశ్రీ

సినిమా గైడ్

- **తమ్ముడు** : మెలోడి, శ్రీ వెంకటేశ్వర, శ్రీరామా, కామేశ్వరి, గోకుల్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక)
- **జురాసిక్ వరల్డ్** : జగదాంబ, రమాదేవి
- **కన్నప్ప** : జగదాంబ, కిన్నెర, శ్రీకన్య, లీలామహల్, నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి), లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ),
- **కుబేర** : సంగం, ఊర్వశి (కంచరపాలెం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **ఎఫ్.1** : రమాదేవి, జగదాంబ,
- **మార్గన్** : శారద, శరత్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 22, టమాటా 30, వంకాయలు (తెలుపు) 38, వంకాయలు (నలుపు) 40, బెండకాయలు 24, పచ్చిమిర్చి 80, కాకరకాయలు 36, బీరకాయలు 28, ఆనపకాయ 20, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 22, క్యారెట్ 44, దొండకాయలు 32, బంగాళ దుంపలు 17, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 58,అల్లం (పాతది) 48, బరబాటి 28, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 42, బద్దచిక్కుడు 50, దోస కాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 85, కొబ్బరికాయ (పెద్దది) 30, బీన్స్ (పెన్సిల్) 90, కీరదోస 34, కాప్సికమ్ 80, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 36, చిలగడదుంపలు 40, కంద 54, దేముడు చిక్కుడు 72, గోరుచిక్కుడు 42, కూర పెండలం 30, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండ ఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 32, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	540
విజయనగరం	544
శ్రీకాకుళం	544

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	76
లైవ్ ధర	96
విత్ స్కిన్	162
స్కిన్‌లెస్	172

ఆర్పీలపై కార్పొరేటర్ మూర్తి యాదవ్ వేధింపులు ఆపాలి

- డ్వాక్రా మహిళల నిరసన
- నిరాహారదీక్ష చేపడతామంటూ హెచ్చరిక
- హోటల్ వద్దకు చేరుకొని నిలదీసేందుకు యత్నం
- సర్ది చెప్పిన పోలీసులు



డ్వాక్రా మహిళలకు సర్ది చెబుతున్న పోలీసులు

మద్దిలపాలెం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : డ్వాక్రా సంఘాల ఆర్పీలపై కార్పొరేటర్ పీతల మూర్తి కక్షసాధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ డ్వాక్రా మహిళలు గ్రేటర్ విశాఖ 22వ వార్డు మంగాపురం కాలనీ వద్ద శుక్రవారం డ్వాక్రా మహిళలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్పీలు కె.జానకి, చంద్రకళ మాట్లాడుతూ 22వ వార్డులో పని చేస్తున్న ఆర్పీలను తొలగించేందుకు కార్పొరేటర్ మూర్తియాదవ్ యూసీడీ పీడీపై ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల భార్యలు.. ఆర్పీలుగా పని చేయకూడదని, వెంటనే వారిని విధుల నుంచి తప్పించాలని అధికారులను ఒత్తిడి తీసుకొస్తున్నారని మండిపడ్డారు. జీవీఎంసీ 22వ వార్డులో అయిదుగురు ప్రభుత్వ ఉద్యోగుల భార్యలు ఆర్పీలుగా పని చేస్తుండుగా, అందులో ఇద్దరిని తొలగించాలని కార్పొ రేటర్ ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఆ ఇద్దరి ఆర్పీలపై కక్షగట్టి, వారిని విధుల నుంచి తప్పిస్తున్నట్టు నోటీసులు కూడా ఇప్పించారని మండిపడ్డారు. ఆర్పీలపై గట్టిగా అరుస్తూ, తిడుతూ మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. పీతల మూర్తి వేధింపులు ఆపి, ఆర్పీలను యథావిధిగా కొనసాగించకుంటే నిరాహారదీక్షకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. అదే సమయంలో పక్కనే ఉన్న మేఘాలయ హోటల్లో మూర్తియాదవ్ ఉన్నారని తెలుసుకుని ఆయన్ని ముట్టడించడానికి డ్వాక్రా మహిళలు హోటల్‌కు చేరుకున్నారు. అంతలో పోలీసులు అక్కడకు చేరుకుని డ్వాక్రా మహిళలకు సర్దిచెప్పి పంపించారు.

నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులకు జరిమానా

వెంకోజీపాలెం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : పాలిథిన్ కవర్లు వాడుతున్న, దుకాణాల వద్ద డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయని వ్యాపారులకు 15వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషోర్ శుక్రవారం తనిఖీలు చేపట్టి జరిమానా విధించారు. ఉదయం కొత్త వెంకోజీపాలెం జాతీయ రహదారి ప్రక్కనున్న వ్యాపారులు తక్కువ మైక్రోన్ కలిగిన కవర్లను వినియోగించడమే కాకుండా దుకాణాల వద్ద డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయకుండా వ్యాపారాలు కొనసాగించడాన్ని వార్డులోని పర్యటించిన ఏఎంవోహెచ్ ప్రసాద్ గమనించారు. ఆయన ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టి నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులకు రూ.2 వేల చొప్పున జరిమానా విధించినట్టు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషోర్ తెలిపారు. ఎవరైనా పాలిథిన్ కవర్లను వినియోగించినా, పరిశుభ్రతను పాటించకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంట మేస్త్రీలు రమణ, రాజు, శ్రీను ఇతర సిబ్బంది ఉన్నారు.



దుకాణాల వద్ద తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిశోర్

కనకమహాలక్ష్మి అమ్మవారికి ఘనంగా క్షీరాభిషేకం



మహారాణిపేట, జూలై 18 (ఆంధ్రజ్యోతి): వన్‌టౌన్‌లోని బురుజుపేటలో కనకమహాలక్ష్మి అమ్మవారికి శుక్రవారం వైభవంగా క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం పసుపు కుంకుమలతో అభిషేకం చేశారు. అనంతరం ఉభయదాతలకు వేదపండితులు, అర్చకులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు.

24 నుంచి శ్రావణమాసం ప్రత్యేక పూజలు

మహారాణిపేట, జూలై 18 (ఆంధ్రజ్యోతి): కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఈ నెల 24 నుంచి ఆగస్టు 22 వరకు శ్రావణమాసపు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ సంఘంఅధ్యక్షుడు ఆరిసెట్టి దినకర్ తెలిపారు. రానున్న శ్రావణమాసం ఐదు శుక్రవారాలలో అమ్మవారిని స్వర్ణ, రజిత, ముత్యాలు, వస్త్రాలు సహా వివిధ రూపాలలో అలంకరిస్తామన్నారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు, లలిత సహస్ర నామపారాయణం చేస్తారని తెలిపారు. ఐదు శుక్రవారాలలో నిర్వహించే సామూహిక కుంకుమ పూజలకు దేవస్థానమే ఉచితంగా పూజా సామగ్రిని సమకూరుస్తుందన్నారు.

27న రక్తదాన శిబిరం

డాబాగార్డెన్స్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): జాతీయ బాడీ బిల్డర్ కిలాని శ్రీనివాస్ జ్ఞాపకార్థం రామాటాకీస్ ఎదురుగా ఉన్న వాయుపుత్ర హెల్త్‌క్లబ్‌లో ఈ నెల 27న స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు డైరెక్టర్ కిలాని గణేష్ తెలిపారు. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు దాతల నుంచి రక్తం సేకరిస్తామన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటుచేయడం ఇది 31వసారని పేర్కొన్నారు. విశాఖ జిల్లా బాడీ బిల్డింగ్ సంఘం, ఆంధ్ర అమెచ్యూర్ బాడీ బిల్డింగ్ సంఘాలలో శ్రీనివాస్ వివిధ పదవులు అలంకరించి విశిష్ట సేవలు అందించారన్నారు. రక్తదాతలు ఎవరైనా స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొనవచ్చునన్నారు. సేకరించిన రక్తాన్ని లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్‌కు అందజేస్తామన్నారు. ఇతర వివరాలకు ఫోన్ 88852 03519ను సంప్రదించాలని కోరారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం



బాలలతో వైశాఖి స్పోర్ట్సు క్లబ్ నిర్వాహకులు

మాధవధార, జూలై 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు అర్హత సాధించిన 30 మంది వైశాఖీ స్పోర్ట్సు క్లబ్ క్రీడల బాలలకు శుక్రవారం టీ షర్టులను ఉచితంగా అందించారు. శని, ఆదివారాల్లో రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్నట్లు తెలిపిన వైశాఖీ స్పోర్ట్సు క్లబ్ ప్రెసిడెంట్ ఎస్.వరప్రసాద్, కార్యదర్శి పి.వి.ఎస్.సుధాకర్‌లు బాలలు మరింతగా రాణించాలని ఆకాంక్షిస్తూ ఈ ప్రోత్సాహాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ రామారావు, వైశాఖీ స్పోర్ట్సు క్లబ్ కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

అక్కయ్యపాలెం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సెల్‌ఫోన్‌కు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీతమ్మధార మండల విద్యాశాఖాధికారి రామారావు సూచించారు. గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలని చెప్పారు. అంతకుముందు పాఠశాల ప్రధానోపాధ్యాయిని జయంతి రాధాకుమారి విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు పుస్తకాలు, యూనీఫాంల పంపిణీ



విద్యార్థినికి పుస్తకాలు అందిస్తున్న ప్రతినిధులు

మహారాణిపేట, జూలై 18 (ఆంధ్రజ్యోతి): అందరి సహకారంతోనే విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని ఏవీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ సింహాద్రినాయుడు అన్నారు. శుక్రవారం కళాశాలలో శక్తి ఎంపవరింగ్ ఉమెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారాలు పంపిణీ చేశారు. అతిథిగా విచ్చేసిన కళాశాల పూర్వ విద్యార్థి పువ్వాడ శేషమస్తాన్‌రావు వీటిని విద్యార్థులకు అందించారు. శక్తి సంస్థ ద్వారా పైడి రజనీ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి, పేద విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. గురువెల్లి జాబిల్లి, నేహా, ఎం.స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ అర్చన విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుదారులకు ఎండీయూ నిర్వాహకుని మస్కా!

» ఇంటికే సరుకులు ఇస్తామని నమ్మించి వేలిముద్రల సేకరణ » అనుమానంతో వాకబు చేస్తే సరుకులు తీసుకున్నట్లు డీలరు జవాబు » అధికారులకు బాధితుల ఫిర్యాదు

మురళీనగర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో అందినకాడికి దోచుకున్న కొందరు ఎండీయూలు ఇప్పుడు చౌకడిపోల వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్నారు. కూటమి సర్కారు వీరి వాహనాల వినియోగాన్ని రద్దుచేయడంతో కార్డుదారుల్ని మోసగించే పనిలో పడ్డారు. వీరికి కొందరు రేషన్ డిపోల డీలర్లే వత్తాసు పలుకుతుండడం గమనార్హం. జీవీఎంసీ 48, 49 బర్మాక్యాంప్ ప్రాంతంలోని డిపోలపై 45, 46 వార్డుల కైలాసపురం డిపోల డీలరు ఎండీయూతో కలసి అక్రమాలకు తెరతీశారు. వారి డిపో నంబరు 63లో సరుకులు ఇచ్చే ఈ పాస్ యంత్రాన్ని కొండ మీది ప్రాంతాలకు పంపించి, కార్డుదారుల్ని మభ్యపెట్టారు. జూన్ నుంచి డిపోల దగ్గరే కార్డుదారులకు బియ్యం అందిస్తున్నా, ఈ నెల సరుకుల్ని ఇళ్ల వద్దకే అందిస్తామని కొందరిని నమ్మించిన మనోజ్ అనే పాత ఎండీయూ ఈ పాస్ యంత్రంలో వారి వేలిముద్రలు తీసుకున్నాడు. రేషన్ వద్దనుకున్న వారికి డబ్బులు అందజేస్తానని చెప్పి పత్తా లేకుండా పోయాడు. విషయం తెలియనివారు సమీపంలోని డిపోకి వచ్చి వాకబు చేస్తే, అప్పటికే వారి వేలిముద్రలు వేసి సరుకులు తీసుకున్నట్లు చూపించింది. లబోదిబోమన్న కార్డుదా



వేలిముద్ర మోసాన్ని చెబుతున్న మహిళ



జగన్ సర్కారు రంగంలోకి దింపిన ఎండీయూ వాహనం

రులు జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. నాలుగేళ్లు ఎండీయూగా ఇదే ప్రాంతంలో సరుకులు ఇచ్చిన వ్యక్తి కావడంతో తాము వేలిముద్రలు వేసినట్లు కార్డుదారులు వాపోయారు. ఇప్పుడు సదరు ఎండీయూ 63వ నంబరు రేషన్ డీలరు దగ్గర పని చేస్తున్నాడు. ఇళ్ల వద్దకు సరుకులు ఇప్పుడు ఇవ్వడం లేదని తెలిసినా ఆ డీలరు తమ డిపోలోని ఈ పాస్ యంత్రాన్ని బయటకు పంపి కార్డుదారులను మోసగించడానికి సహకరించారు. ఎక్కడి వారైనా ఏ డిపోలో అయినా రేషన్ సరుకులు తీసుకునే పోర్టబిలిటీ విధానం అమలులో ఉంచడంతో వారు కార్డుదారుల్ని బోల్తా కొట్టిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ప్రతి నెల 28 నుంచి 1వ తేదీ వరకు ఇళ్ల వద్దకే సరుకుల్ని తీసుకుని డీలరే అందజేస్తున్నారు. ఈ ఒక్క పాయింట్‌ను అవకాశంగా తీసుకున్న కొందరు ఎండీయూలు గతంలో మాదిరిగా ఇంకా సరుకులు ఎవరైనా తమకు నచ్చితే, ఇంటి వద్దకు వచ్చే ఈ పాస్ మెషీన్‌లో వేలిముద్ర వేసి బియ్యం లేదా అందుకు సమానమైన నగదు తీసుకోవచ్చని మోసగిస్తున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం : డీఎస్‌వో

మోసపూరిత చర్యలకు పాల్పడితే ఎక్కడి డిపో వారైనా కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం ఎండీయూ వ్యవస్థను రద్దు చేసి, సబ్సిడీ వాహనాలైతే వారికే చెందేలా ఎన్‌ఓసీలు కూడా జారీ చేస్తోంది. జీవనోపాధి వారే చూసుకోవాలి. ఓ డీలరు పరిధిలోని కార్డుల్ని మరో డీలరు డిపోలో ఈ పాస్ మెషీన్ పంపి వేలిముద్రలు తీసుకోవడం తప్పుడు పనిగా పరిగణించి, అవసరమైన చర్యలు తీసుకుంటాం. వృద్ధులు, దివ్యాంగులకు మాత్రమే ఇంటి వద్దకు రేషను సరుకులు అందిస్తాం. ఈ విషయాన్ని అందరు కార్డుదారులు గమనించాలి.

-వి.భాస్కరరావు, డీఎస్‌ఓ, విశాఖపట్నం

ఘనంగా గురుదత్ శత జయంతి వేడుకలు



గురుదత్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఫిల్మ్ సొసైటీ ప్రతినిధులు

సీతంపేట, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ద్వారకానగర్‌లో గల పౌరగ్రంథాలయంలో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రముఖ హిందీ క్లాసిక్ చిత్రాల నటుడు, దర్శకుడు, నిర్మాత గురుదత్ శత జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గురుదత్ చిత్రపటానికి వైజాగ్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షుడు ఎ.కాశీవిశ్వేశ్వరరావు, కార్యదర్శి నరవ ప్రకాశరావు, సాహితీ అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటీవల మృతి చెందిన సినీ విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావుకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గురుదత్ చిత్రాలన్నీ ఆణిముత్యాలని, ప్రతి చిత్రం ఒక్కో నిఘంటువుగా ఉంటాయని, భాషతో సంబంధం లేకుండా అందరినీ అలరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన నటించి, దర్శకత్వం వహించి ఆణిముత్యంగా నిలిచిన 1957లో విడుదలైన 'ప్యాసా' చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ప్రతినిధులు కృష్ణారావు, బి.చిన్నారావు, హుస్సేన్, డాక్టర్ బాబ్జి, సాహితీ అభిమానులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి అభినందన



పీవీఎన్ మాధవ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న టీడీపీ నాయకుడు వరప్రసాద్, చిత్రంలో ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

మురళీనగర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌ను 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎస్.వరప్రసాద్, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజుతో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నూతన ఒరవడికి తగ్గట్టుగా యువనేతల్ని ప్రోత్సహించడం గొప్ప పరిణామమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సుదీర్ఘ అనుభవమున్న నాయకునిగా మాధవ్ సేవలు పార్టీ పటిష్టానికి, యువతకు మార్గదర్శకంగా ఉంటాయని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు.

కేకే లైన్‌లో రైళ్ల గమ్యాల కుదింపు

విశాఖపట్నం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): కేకే లైనులో పలు రైళ్ల పాక్షిక రద్దు, గమ్యాల కుదింపు కొనసాగుతున్నాయి. సాంకేతిక కారణాలతో రైళ్ల రాకపోకలకు అంతరాయం నెలకొన్న నేపథ్యంలో ఈ నెల 19 నుంచి 24 వరకు కిరండూల్ రైళ్లతోపాటు హిరాకుడ్, సమలేశ్వర్, ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను పాక్షిక రద్దు చేయడంతోపాటు కొరాపుట్ వరకే నడిపిస్తామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు.

విశాఖ-కిరండూల్-విశాఖ రాత్రి ఎక్స్‌ప్రెస్ (18515) ఈ నెల 19 నుంచి 22 వరకు విశాఖ-కొరాపుట్, తిరుగు ప్రయాణంలో ఇదే ఎక్స్‌ప్రెస్ (18516) ఈ నెల 20 నుంచి 23 మధ్య కొరాపుట్-విశాఖ మధ్య మాత్రమే తిరుగుతాయి. కొరాపుట్-కిరండూల్ మధ్య రాకపోకలు రద్దు చేశారు. అలాగే విశాఖ-కిరండూల్ పాసింజర్ (58501) ఈ నెల 19, 20 తేదీల్లో విశాఖ-కొరాపుట్ మధ్య, తిరుగు ప్రయాణంలో కిరండూల్-విశాఖ పాసింజర్ (58502) ఇదే తేదీల్లో కొరాపుట్-విశాఖ మధ్య మాత్రమే తిరుగుతాయి.

హౌరా-జగదల్‌పూర్ సమలేశ్వర్ ఎక్స్‌ప్రెస్ (18005) ఈ నెల 19 నుంచి 22 వరకు హౌరా-కొరాపుట్ మధ్య, తిరుగు ప్రయాణంలో జగదల్‌పూర్-హౌరా ఎక్స్‌ప్రెస్ (18006) ఈ నెల 20 నుంచి 24 వరకు కొరాపుట్-హౌరా మధ్య నడుస్తాయి. ఈ సర్వీసులకు కొరాపుట్-జగదల్‌పూర్ మధ్య రాకపోకలను రద్దు చేశారు.

రౌర్కెలా-జగదల్‌పూర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (18107) ఈ నెల 19 నుంచి 22 వరకు రౌర్కెలా-కొరాపుట్ మధ్య, తిరుగు ప్రయాణంలో జగదల్‌పూర్-రౌర్కెలా (18108) ఈ నెల 19 నుంచి 23 వరకు కొరాపుట్-రౌర్కెలా మధ్య మాత్రమే నడుస్తాయి.

ఇక భువనేశ్వర్-జగదల్‌పూర్ హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్ (18447) ఈ నెల 19 నుంచి 22 వరకు భువనేశ్వర్-కొరాపుట్ మధ్య, తిరుగు ప్రయాణంలో జగదల్‌పూర్-భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్ (18448) ఈ నెల 19 నుంచి 23 వరకు కొరాపుట్- భువనేశ్వర్ మధ్య మాత్రమే నడుస్తాయని డీసీఎం పేర్కొన్నారు.

క్షయ నిర్మూలనపై అవగాహన



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డా.దివ్య

కంచరపాలెం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): క్షయ నిర్మూలనపై జీవీఎంసీ 57వవార్డు పరిధి సిద్దార్థనగర్, ఆశవానిపాలెం గ్రామాల్లో శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. భవానీ గార్డెన్ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డా.దివ్య ప్రజలకు ఈ వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలు తదితర అంశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని గవర కార్పొరేషన్ డైరెక్టర్ పెంటకోట అజయ్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం సిబ్బంది స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధిబారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ముర్రు వాణి, సూపర్‌వైజర్ సూర్యనారాయణ, స్థానికులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి జిల్లా వైద్యాధికారి హామీ



డాక్టర్ పి.జగదీశ్వరరావుకి వినతి పత్రం అందచేస్తున్న ఆశా కార్యకర్తలు

సీతమ్మధార, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి తన కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆశా కార్యకర్తల నుంచి వినతులు తీసుకొని తన స్థాయిలో ఉన్నవాటిని త్వరలోనే పరిష్కరిస్తానన్నారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కరించాల్సిన వాటిని ఉన్నతాధికారులకు పంపిస్తామని ఆయన తెలిపారు. ఆశా వర్కర్లు పనిచేసే చోట ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో గ్రీవెన్స్ సమావేశాన్ని మూడు నెలలకు ఓసారి నిర్వహించి వెంటనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. జిల్లాలో ఆశా కార్యకర్తలంతా బాగా పనిచేస్తున్నారని, మరింతగా శ్రమించి జిల్లాకు మంచి పేరుతేవాలని డాక్టర్ జగదీశ్వరరావు సూచించారు. సమావేశంలో ఎం.సత్యవతి, డీపీహెచ్ఎన్‌వో మణికుమారి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం



జ్యోతినగర్‌లో అవగాహన కల్పిస్తున్న జోనల్ కమిషనర్ రాము

మర్రిపాలెం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరి చేరవని జోన్-5 కమిషనర్ బి.రాము అన్నారు. శుక్రవారం గ్రేటర్ పరిధి 54వ వార్డు జ్యోతినగర్‌లో నిర్వహించిన ఫ్రైడే-డ్రైడే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చెత్త, చెదారాలను ఎప్పటికప్పుడు ఇళ్లకు దూరంగా జీవీఎంసీవారు ఏర్పాటు చేసిన చెత్తడబ్బాల్లో వేయాలని సూచించారు. ఇంటికి వచ్చిన పారిశుధ్య కార్మికులకు చెత్తను అందజేయలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు కుట్టా కార్తీక్, అవనాపు రమణ, సచివాలయ, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యమపాశాల్లా విద్యుత్ తీగలు..!



పాత రామారావు ఆసుపత్రి సమీపంలో ఓ స్తంభం వద్ద పిచ్చుకగూడులా సర్వీస్ వైర్లు



భవనం శ్లాబ్‌ను తాకుతూ వెళ్తున్న మెయిన్ వైర్లు

కంచరపాలెం,జూలై 18 (ఆంధ్రజ్యోతి): కంచరపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ స్తంభాలు పిచ్చుక గూళ్ల మాదిరి దర్శనమిస్తూ, ఏ క్షణాన ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితిలో ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నాయి. జీవీఎంసీ 55వ వార్డు కొత్తరెడ్డి కంచరపాలెం పాత రామారావు ఆసుపత్రి సమీపంలోని స్తంభం నెంబరు డీఎఫ్ 122ఎ/5 వద్ద పరిస్థితి మరీ భయానకంగా ఉండడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ స్తంభానికి అస్తవ్యస్తంగా సర్వీస్ వైర్లు తగిలించడంతో పాటు మెయిన్ వైర్లు సమీపంలోని భవనం శ్లాబును తాకుతూ ఉన్నాయి. భవనం యజమానితో పాటు పరిసరాల్లో నివాసం ఉంటున్నవారు భయాందోళన చెందుతున్నారు. ఎప్పుడో తయారు చేసిన పాత ఇనుప స్తంభాలు..ఆపై తలకు మించిన భారంగా సర్వీస్ వైర్లు,కేబుల్ వైర్లతో ఊగిసలాడుతుండడంతో స్థానికులు, అటుగా వెళ్తున్న వారు ఉలిక్కిపడుతున్నారు. ఇదే పరిస్థితి రెడ్డికంచరపాలెం, జాషువానగర్,గొల్లకంచరపాలెం, వివేకానంద వీధి, అశోక్ నగర్‌లోనూ చోటుచేసుకుని ఉంది. రానున్న వర్షాకాలంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఢిల్లీలో స్వచ్ఛ అవార్డు స్వీకరించి నగరానికి చేరుకున్న మేయర్

» ఘన స్వాగతం పలికిన జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు



మేయర్ పీలా శ్రీనివాసరావుకు స్వాగతం పలుకుతున్న అధికారులు, ఉద్యోగులు

వెంకోజీపాలెం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛ సర్వేక్షణ్-2024కు సంబంధించి సఫాయిమిత్ర సురక్షిత్ షహర్ ప్రత్యేక కేటగిరిలో జీవీఎంసీకి లభించిన ప్రథమ స్థానం పురస్కారాన్ని ఢిల్లీలో స్వీకరించి శుక్రవారం నగరానికి విచ్చేసిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్- 2024కు సంబంధించి సఫాయిమిత్ర సురక్షిత్ షహర్ ప్రత్యేక కేటగిరిలో జీవీఎంసీ ప్రథమ స్థానం అవార్డును పొందిందని, ఇది విశాఖ నగరానికి ఒక మంచి గౌరవం అని, ఇందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ హరేంద్రప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జీవీఎంసీ ఉన్నతాధికారులు, ప్రజా ఆరోగ్య అధికారులు ముఖ్యంగా పారిశుధ్య కార్మికులు, ప్రజల సహకారం సమష్టి కృషితోనే ఈ అవార్డు జీవీఎంసీకి దక్కిందని పేర్కొన్నారు. ఇదే కృషితో 2025 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో దేశంలోనే ప్రథమ స్థానం సాధించేందుకు మరింత కృషి చేయాలని అధికారులు, ఉద్యోగులకు నగర మేయర్ ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ, ప్రధాన ఇంజనీర్ పల్లంరాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్‌రావు, ప్రధాన వైద్యాధికారి ఈఎన్వీ నరేష్‌కుమార్, డీసీఆర్ ఎస్.శ్రీనివాస్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి, కార్యదర్శి బీవీ రమణ, ఇతర జీవీఎంసీ అధికారులు, ఇంజనీర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే మురుగు ప్రవాహం



రోడ్డుపై నిలిచిన మురునీరు

జ్ఞానాపురం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 33వ వార్డు పరిధిలోని కెప్టెన్ రామారావు జంక్షన్ నుంచి వెంకటేశ్వరమెట్టకు వెళ్లే దారిలో ఉన్న కాలువ జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యాన్ని చాటుతోంది. చిన్నపాటి వర్షానికి కూడా కాలువలో నీరు రోడ్డుపైకి పారుతుంది. ఈ ప్రాంతంలో నిర్మించిన బహుళ అంతస్తుల నిర్మాణానికి మేలు చేసేందుకు అనిపించేలా జీవీఎంసీ అధికారుల తీరు ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగేలే బహుళ అంతస్తుల నిర్మాణదారులు వ్యవహరించినా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. రహదారిపై వెళ్లేవారు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

తలసేమియా రన్ ఏర్పాట్లపై చైర్మన్ల సమీక్ష

సిరిపురం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): తలసేమియా రన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శాప్ చైర్మన్ రవినాయుడు కోరారు. ఆర్కే బీచ్‌రోడ్డులో శనివారం ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల సహాయార్థం చేపడుతున్న రన్, మ్యూజికల్ నైట్ కార్యక్రమ ఏర్పాట్లపై శాప్ చైర్మన్ రవినాయుడు, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్, ఎన్టీఆర్ ట్రస్ట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అడుసుపల్లె గోపి వీఎంఆర్డీఏ కార్యాలయంలో శుక్రవారం సమీక్షించారు. తాగునీరు, వైద్యం, అంబులెన్స్, సెక్యూరిటీ, పార్కింగ్, స్టాల్స్, ట్రాఫిక్, కంట్రోల్ రూమ్‌లను సమర్థంగా నిర్వహించాలన్నారు. స్వచ్ఛంద సంఘాలను సమన్వయం చేసుకోవాలన్నారు.

కెమికల్ ఇంజనీరింగ్ బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా చిట్టిబాబు

వెంకోజీపాలెం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : ఏయూ ఇంజనీరింగ్ కళాశాల కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు ఎన్.చిట్టిబాబు బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను ఏయూ ఉపకులపతి జీపీ రాజశేఖర్ నుంచి ఆయన స్వీకరించారు. ఆచార్య కేవీ రమేష్ నుంచి చిట్టిబాబు బాధ్యతలను స్వీకరిస్తారు. ఈ సందర్భంగా ఆయనను ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు అభినందించారు.



వీసీ నుంచి నియామక పత్రం అందుకుంటున్న దృశ్యం

ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులకు మోక్షం

» బీజేపీ సీనియర్ నేత మూల వెంకటరావు విశ్వాసం

మాధవధార, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉన్న జంఝావతి, వంశధార నదులపై ప్రాజెక్టులు ఎన్డీఏ కూటమి హయాంలోనే సాధ్యపడతాయని బీజేపీ నాయకుడు మూల వెంకటరావు పేర్కొన్నారు. ప్రస్తుతం ఏపీ, ఒడిశాలలో కూటమి పార్టీల ప్రభుత్వాలే ఉండటంతో ఉత్తరాంధ్ర ప్రజల కలనెరవేరే సమయం ఆసన్నమైందని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న పీవీఎన్.మాధవ్ సమర్థత ప్రాజెక్టుల రూపకల్పనకు దోహదం చేస్తుందన్నారు. శ్రీకాకుళం, విజయనగరంలో రెండున్నర లక్షల ఎకరాలకు, ఒడిశాలో 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే నేరడి, జంఝావతి ప్రాజెక్టుల రూప కల్పనకు రాష్ట్రం మరింతగా కృషి చేయాలన్నారు. బీజేపీ హయాంలోనే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పరీక్ష ఫలితాల వెల్లడిలో జాప్యం

(5వ పేజీ తరువాయి)

లేదో అన్న భయం కూడా విద్యార్థులను వెంటాడుతోంది.

అధికారులు దృష్టిసారిస్తారా.?

పరీక్ష ఫలితాల వెల్లడిలో జాప్యానికి గల కారణాలను అధికారులు వెల్లడించడం లేదు. లక్షల్లో పేపర్లు మూల్యాంకనం చేయాల్సి ఉంది. ఇప్పటికిప్పుడు ఈ ప్రక్రియను ప్రారంభించినా రెండు, మూడు నెలలు పట్టే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ విషయమై వైస్ చాన్సలర్, ఇతర అధికారులకు శనివారం వినతిపత్రం సమర్పించేందుకు విద్యార్థి సంఘాలకు చెందిన ప్రతినిధులు సిద్ధమవుతున్నారు.

ఉపాధ్యాయులకు హ్యాండ్ బుక్స్

(5వ పేజీ తరువాయి)

సమావేశంలోగా అంటే దాదాపు నెల రోజుల వరకు విద్యార్థులకు బోధన చేయాల్సిన అంశాలపై చర్చించాలి. ప్రతి సబ్జెక్టుకు సీనియర్ టీచర్‌ను రీసోర్స్ పర్సన్‌గా నియమించారు. విద్యార్థుల సామర్థ్యాల పెంపుతోపాటు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు దీటుగా తయారుచేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా టీచర్లు అభిప్రాయపడుతున్నారు. కాగా కొత్తగా జిల్లా, మండల స్థాయిల్లో అకడమిక్ ఫోరం ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. విద్యార్థులు, పాఠశాల అభివృద్ధిపై ఫోకస్ పెట్టేందుకు ఈ ఫోరాలు ఏర్పాటుచేస్తున్నట్టు అధికారులు తెలిపారు.

ఘనంగా దుర్గమాంబ ఆలయ వార్షికోత్సవం



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

పెదగంట్యాడ, జూలై 18(ఆంధ్రజ్యోతి): స్థానిక కండిపిల్లి వీధిలోని శ్రీదుర్గమాంబ ఆలయ వార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారిని కూరగాయలు, పండ్లు, ఆకుకూరల ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పలువురు నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

అగనంపూడి, (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 85వ వార్డు ఉక్కు నిర్వాసిత గ్రామాల ఆరాధ్య దేవత దుర్గమాంబకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారిని నూతన వస్త్రాలు, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పరిసర ప్రాంతాల ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. బొర్రమాంబ పారాయణ సేవా సమితి మహిళలు ఆలయంలో లలితా పారాయణం, విష్ణుసహస్ర నామా పారాయణాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు చెక్

ఆటోనగర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 88 వార్డు యాదవ జగ్గరాజుపేటలో త్రాగునీటి సమస్యకు చెక్ పెడతూ శుక్రవారం నూతన బోరును కార్పొరేటర్ ముత్యాల నాయుడు ప్రారంభించారు. అనంతరం కాలనీలో వీధిలైట్ల మరమ్మతు విషయాన్ని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లామని 15 నూతన లైట్లను మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కోళ్ల వ్యర్థాల అక్రమ రవాణాపై విచారణ జరపాలని వినతి



సీఐ పార్థసారథికి వినతపత్రం అందజేస్తున్న 76వవార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు

పెదగంట్యాడ, జూలై 18 (ఆంధ్రజ్యోతి): కోడి వ్యర్థాల అక్రమ రవాణాపై సమగ్ర విచారణ జరపాలని జీవీఎంసీ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 76వవార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు గాజువాక సీఐ పార్థసారధిని కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈనెల 5న గాజువాక ప్రాంతంలో కోడి వ్యర్థాలలోడుతో అనధికారంగా తిరుగుతున్న ఒక వ్యాన్‌ను తాను గుర్తించి, దాన్ని రామచంద్రానగర్ డంపింగ్ యార్డులో ఉంచానని, అదే రోజు రాత్రి దాన్ని తరలించుకు పోయారని పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపించి దోషులై చర్యలు తీసుకోవాలని కోరారు.

సినిమా గైడ్

● **తమ్ముడు** : మెలోడి, శ్రీ వెంకటేశ్వర, శ్రీరామా, కామేశ్వరి, గోకుల్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక)

● **జురాసిక్ వరల్డ్** : జగదాంబ, రమాదేవి

● **కన్నప్ప** : జగదాంబ, కిన్నెర, శ్రీకన్య, లీలామహల్, నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి). లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ),

● **కుబేర** : సంగం, ఊర్వశి (కంచరపాలెం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)

● **ఎఫ్.1** : రమాదేవి, జగదాంబ,

● **మార్గన్ :** శారద, శరత్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 22, టమాటా 30, వంకాయలు (తెలుపు)38,వంకాయలు (నలుపు) 40, బెండకాయలు 24, పచ్చిమిర్చి 80, కాకరకాయలు 36, బీరకాయలు 28, ఆనపకాయ 20, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 22, క్యారెట్ 44, దొండకాయలు 32, బంగాళదుంపలు 17, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 58, అల్లం (పాతది) 48, బరబాటి 28, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 42,బద్దచిక్కుడు 50, దోస కాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 85, కొబ్బరికాయ (పెద్దది) 30, బీన్స్ (పెన్సిల్) 90, కీరదోస 34, కాప్సికమ్ 80, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 36, చిలగడదుంపలు 40, కంద 54, దేముడు చిక్కుడు 72, గోరు చిక్కుడు 42, కూర పెండలం 30, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 32, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్)	(వంద - రూ.లలో)
విశాఖపట్నం	540
విజయనగరం	544
శ్రీకాకుళం	544

చికెన్ ధరలు	బ్యాగ్
రైతు ధర	76
లైవ్ ధర	96
విత్ స్కిన్	162
స్కిన్‌లెస్	172

ఆక్రమణల్లో ఫుట్‌పాత్‌లు



గాజువాక వంటిళ్లు మార్గంలో ఫుట్‌పాత్‌లపై చిరు వర్తకులు ఏర్పాటు చేసిన దుకాణాలు

గాజువాక, జూలై 18 (ఆంధ్రజ్యోతి): పాదచారుల కోసం గాజువాక జోన్‌లో ప్రధాన రహదారులకు ఇరువైపుల కోట్లరూపాయిలు వెచ్చించి నిర్మించిన ఫుట్‌పాత్‌లు వ్యాపారాలకు కేరాఫ్ అడ్రాస్‌గా మారాయి. ఒకరిని చూసి మరోకరు ఫుట్‌పాత్‌లమీదే వ్యాపారాలు చేస్తున్నారు. ఇంతలా ఆక్రమణలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారులు నిత్యం రద్దీగా ఉండడంతో పాదచారులు నడిచేందుకు వీలుగా ఈమధ్యనే గాజువాక జోనల్ పరిధిలో ఉన్న మేయిన్ రోడ్లకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లు నిర్మించారు. కానీ చిరు వర్తకులు వాటిని ఆక్రమించి ఇష్టానుసారం వ్యాపారాలు చేస్తున్నారు. అసలు పాదచారులు నడిచేందుకు వీలు లేకుండా ఆక్రమించేశారు. ఇవి సరిపోవు అన్నట్టు మరికొంత మంది దుకణాదారులు రోడ్డుపైనే ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు చేసి టిఫిన్ సెంటర్‌లు, వస్త్ర దుకాణాలు, మోకానిక్ షాప్‌లు ఏర్పాటు చేసుకున్నారు. గాజువాక జోనల్ కార్యాలయం ఎదురు ఫుట్‌పాత్‌లపైనే కార్లను పార్కింగ్ చేస్తున్నారు. ఇలా ఎక్కడ పడితే అక్కడ ఫుట్‌పాత్‌లను ఆక్రమించేస్తున్నారు. దీనిపై జీవీఎంసీకి ఫిర్యాదులు అందినప్పటికి చర్యలు తీసుకోవడంలో అధికారులు మాత్రం వెనకడుగులు వేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

75వ వార్డులో 'తొలి అడుగు'

పెదగంట్యాడ, జూలై 18(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 75వ వార్డు అయ్యన్నపాలెం, మొల్లివానిపాలెం కాలనీల్లో శుక్రవారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని వార్డు టీడీపీ అధ్యక్షుడు నమ్మి అప్పారావు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కార్యవర్గం కాలనీలోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ఏడాది పాలనపై మహిళల అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత కాలనీగా తిరుమలనగర్

కూర్మన్నపాలెం,జూలై 18 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్‌ను నిర్మూలించి మనల్ని మనం రక్షించుకునే ఉద్యమంలో మేము సైతం అంటూ 87 వార్డు తిరుమల నగర్ కాలనీ వాసులు నడుంబిగించారు. ప్లాస్టిక్ వల్ల ప్రజలకు జరుగుతున్న అనర్థాలను ర్యాలీలను నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కాలనీలో ఓ శుభకార్యంలో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులకు బదులు స్టీలు కంచాలు, గ్లాసులు వాడడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆరేళ్ల క్రితమే ఈ కాలనీని ప్లాస్టిక్ రహిత కాలనీగా మార్చిన ప్రజల సేవలను పలువురు కొనయాడారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక ప్రయోజనాలు పునరుద్ధరించాలని వినతి

ఉక్కుటౌన్‌షిప్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : స్టీల్ ప్లాంట్‌లో బీఎఫ్-3 (అన్నపూర్ణ)ను విజయవంతంగా ప్రారంభించడంలో ఉక్కు యాజమాన్య కఠోర శ్రమ, ప్రణాళిక ఉందని గుర్తింపు యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేఎస్ఎన్.రావు, డి.ఆదినారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఉద్యోగులకు పలు ఆర్థిక ప్రయోజనాల్లో కోత విధించారని, జీతం కూడా 305 శాతం పెండింగ్‌లో ఉందన్నారు. దీనిపై చర్యలు తీసుకుని ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు పునరుద్దరించాలని యాజ మాన్యానికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్మికుల సంక్షేమం కోసం యూనియన్ తరఫున పూర్తి సహకారం అందిస్తామన్నారు.

'కార్పొరేటర్లకు ఆహ్వానం లేకపోవడం సరికాదు'

గాజువాక, జూలై 18 (ఆంధ్రజ్యోతి): గాజువాక నియోజకవర్గంలో టిడ్కో చైర్మన్ పర్యటనలో స్థానిక కార్పొరేటర్‌లకు ఆహ్వానం లేకపోవడం సరికాదని 76, 67వ వార్డు కార్పొరేటర్‌లు గంధం శ్రీనివాస్, పల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. వైసీపీ హయాంలో పూర్తిగా నిర్వీర్యమైన టిడ్కో వ్యవస్థను కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత లబ్ధిదారులకు ఇవ్వాలని సంకల్పించి ముందడుగు వెసిందని అన్నారు. అయితే గురువారం టిడ్కో చైర్మన్ గాజువాకలో పర్యటించారని, ఇది మంచి విషయమేనని, కానీ స్థానిక కార్పొరేటర్లుకు ఆహ్వానం లేకపోవడం బాధకలిగించిందని అన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. తమను ఆహ్వానిస్తే సమస్యలు వివరించడంతో పాటు ప్రస్తుత పరిస్థితులను తెలియజేసే అవకాశం ఉండేదని తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.

'నర్సింగ్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి'



నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

అక్కిరెడ్డిపాలెం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : ఎటువంటి అనుమతులు లేకుండా నర్సింగ్ కళాశాలను నిర్వహించడంతో పాటు విద్యార్థులను సమస్యలకు గురిచేస్తున్న మదర్ థెరిసా నర్సింగ్ కళాశాల యాజమాన్యంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి ఫణీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. షీలానగర్‌లోని మదర్ థెరిసా నర్సింగ్ కళాశాల యాజమాన్య వైఖరిని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన చేశారు. ఈ సందర్భంగా ఫణీంద్రకుమార్ మాట్లాడుతు ఫ్రీ సీట్ల పేరుతో పలు జిల్లాలకు చెందిన విద్యార్థులను ఆకర్షించి విద్యార్థులు సమస్యలకు గురిచేస్తున్నారని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తక్షణమే ఈ కళాశాలపై చర్యలు తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని జిల్లా కార్యదర్శి నాగరాజు కోరారు.

నీటి వృథా... పట్టించుకోరా?

కూర్మన్నపాలెం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 87 వార్డు వడ్లపూడిలో పైపులైన్ పగిలిపోవడంతో తాగునీరు ఏరులై పారుతోంది. తాగునీరు సరిగా అందక కణితి, వడ్లపూడి, గణేశ్ నగర్ కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు ఇన్ని ఇబ్బందులు పడుతుంటే అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించాలని కాలనీల ప్రజలు కోరుతున్నారు.



తవ్వకాలతో గోతులు పడిన రోడ్డు

గోతులు తవ్వేసి..వదిలేశారు

పెందుర్తి, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : పెందుర్తి రహదారిలో కేబుల్ పనుల కోసం ఇటీవల గోతులు తవ్వారు.పనులు పూర్తయిన తరువాత గోతులు పూడ్చకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ మార్గంలో వీధి లైట్లు కూడా సక్రమంగా లేకపోవడంతో రాత్రి వేళ ప్రయాణాలు చేస్తున్న వారు గుంతల్లో పడి గాయపడుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి గోతుల పూడ్చివేతకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

89వ వార్డులో ఫ్రై డే-డ్రై డే

గోపాలపట్నం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : ప్రతిఒక్కరూ వారంలో ఒక రోజు డ్రై డే పాటించి, దోమల నిర్మూలనకు సహకరించాలని 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్ కోరారు. శుక్రవారం ఆదర్శనగర్‌లో జరిగిన ఫ్రై డే-డ్రై డే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వీధులను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య సిబ్బందికి సహరించాలని కోరారు. ఏఎంహెచ్‌వో అప్పలనాయుడు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ప్రతిఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

'స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయొద్దు'

మల్కాపురం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయవద్దని, పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం చైతన్యనగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మా ట్లాడుతూ గత ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగిస్తే తప్పుపట్టిన కూటమి నాయకులు ఇప్పుడు ఎలా ఏర్పాటు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పెంచారు. కార్యక్రమంలో నాయకులు గుడాల రాంబాబు, గండి అప్పారావు, లక్ష్మి, కనక తదితరులు పాల్గొన్నారు.

వేపగుంట : స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని కోరుతూ సీపీఐ పెందుర్తి మండల సమితి ఆధ్వర్యంలో వేపగుంట కూడలిలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ. జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. శ్రీనివాస్, వై. రాంబాబు పాల్గొన్నారు.

దశల వారీగా సమస్యల పరిష్కారం

పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

గోపాలపట్నం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : వార్డులోని సమస్యలను దశల వారీగా పరిష్కరించి, నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని పశ్చిమ ఎమ్మెల్యే పి. గణబాబు అన్నారు. కొత్తపాలెం లోని ధనుష్ కల్యాణ మండపంలో 89, 90, 91, 92 వార్డుల ముఖ్య నాయకులు, పలు విభాగాల అధికారులతో శుక్రవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ ప్రతి వార్డులో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వార్డుల్లో అపరిష్కృత సమస్యలు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరాతీశారు. తాగునీరు, వీధి దీపాలు నిర్వహణ, విద్యుత్ సరఫరా, శానిటేషన్‌లో ఎటువంటి సమస్యలు తలెత్తినా తక్షణమే పరిష్కరించేలా అధికారులు ఉండాలని సూచించారు. రెవెన్యూ శాఖకు వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. రేషన్ పంపిణీలో ఇబ్బందులు ఎదురుకాకుండా చూడా లని తెలిపారు. ఈ సమావేశంలో గోపాలపట్నం తహశీ ల్దార్ రమేశ్, జడ్సీ హేమవతి, కార్పొరేటర్లు దాడి వెంకటరమేశ్, బొమ్మిడి రమణ, కొత్తపాలెం పీఏసీఎస్ చైర్మన్ బొడ్డేటి విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ఆర్పీపేట (కంచరపాలెం) : కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే గణబాబు అన్నారు. ఆయన ఆర్పీపేట, కంచరపాలెం, కె.కాలనీ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలల్లో సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రతి పాఠశాల ఐదు స్టార్ గ్రేడింగ్ సాధించేలా విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో మరిన్ని సదుపాయాల కల్పనకు ధాతలు సహకారం తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శరగడం రాజశేఖర్, ఎంఈవో దివాకర్, ఆర్పీపేట హెచ్ఎం రాజ్యలక్ష్మి, పెంటకోట అజయ్‌బాబు, బండారు అప్పలరాజు పాల్గొన్నారు.

ములగాడ రోడ్డుకు మరమ్మతులు



గోతులను పూడుస్తున్న దృశ్యం

మల్కాపురం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : ములగాడ రోడ్డు మరమ్మతులకు అధికారులు ఎట్టకేలకు చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు) రహదారి మరమ్మతు విషయమై స్పందించి పోర్టు అధికారులతో మాట్లాడారు. అందులో భాగంగా తొలుత రోడ్డు మరమ్మతులు చేపడుతున్నారు. ఈ పనులు పూర్తయిన వారం రోజుల తరువాత ములగాడ నుంచి శ్రావణి షిప్పింగ్ కార్పొరేషన్ వరకు, మారుతి జంక్షన్ నుంచి షీలానగర్ హైవేకు వెళ్లే రహదారి వరకు కొత్తగా రోడ్డు నిర్మించనున్నారు.ఇందుకు గాను పోర్టు అధికారులు రూ. 73 లక్షలు మంజూరు చేశారు. కాగా ఈ రహదారిలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. డాక్‌యార్డుకు సమీపంలో ఉన్న సర్దార్ వల్లాబాయ్ పటేల్ వంతెనను పునర్నిర్మాణంలో భాగంగా రెండేళ్ల క్రితం మూసివేశారు. అప్పటి నుంచి అటు గాజువాక నుంచి, ఇటు పారిశ్రామిక ప్రాంతం నుంచి నగరంలోకి వెళ్లే వేలాది మంది ములగాడ రోడ్డు మీదుగా రాకపోకలు చేస్తున్నారు. రహదారిలో గోతులు ఉన్నప్పటికీ ములగాడ మీదుగా నగరంలోకి వెళ్తే 10 నుంచి 15 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని ఈ రోడ్డులోనే ప్రయాణాలు సాగిస్తున్నారు. కొత్తగా రోడ్డు నిర్మిస్తే వాహనదారుల కష్టాలు తీరుతాయి.

యువత రచనలపై ఆసక్తి చూపాలి

మల్కాపురం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : యువత రచనా రంగంలో రాణించాలని ప్రముఖ రచయిత కొయిలాడ బాబు అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో గరిమ సాంస్కృతిక సంస్థ పుష్కరోత్సవాల్లో భాగంగా ఏర్పా టు చేసిన అంతర్జాల సాహిత్యం- యువత అన్న సదస్సులో ఆయన మాట్లాడారు. ఇంటర్నెట్‌వల్ల యువతలో రచనా నైపుణ్యం పెరుగుతుందని, వారి రచనలు సత్వరమే ప్రచురితం అవుతాయన్నారు. సరికొత్త రచనలకు అవకాశం ఏర్పడుతుందని, సులభంగా ప్రపంచ గుర్తింపు లభిస్తుందన్నారు. ఉపాధ్యాయుడు, రచయిత సీహెచ్ చినసూర్యనారాయణ మాట్లాడుతూ ఆన్‌లైన్ సాహిత్యం యువత జీవితంలో ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గరిమ సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకుడు కెవిఎన్ నరసింహం, వినియోగ సమాచారం పత్రిక సంపాదకుడు రామకృష్ణ, సెయింట్ ఆన్స్ కళాశాల తెలుగు అధ్యాపకురాలు లక్ష్మీదేవి, ఎన్ఎస్ఎస్ సీనియర్ ప్రోగ్రామ్ అధికారులు ఇపీఎస్ బాగ్యలక్ష్మి, వై. అనసూయదేవి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రముఖ రచయిత కొయిలాడ బాబు



కుటుంబానికి సరకులు అందిస్తున్న సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు

పేద కుటుంబానికి సాయం

అగనంపూడి, జూలై 18 (ఆంధ్రజ్యోతి): సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ జీవీఎంసీ 85వ వార్డు పెదమడకలోని పేద కుటుంబానికి అండగా నిలిచింది. ఈ సందర్భంగా శుక్రవారం ఆ కుటుంబానికి నెలకు సరిపడ నిత్యావసర సరకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులపై నిర్లక్ష్యం తగదు

▸▸ ఉక్కు అఖిలపక్ష కార్మిక నాయకులు

ఉక్కుటౌన్‌షిప్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల తొలగింపు ఆపాలని అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు అన్నారు. ప్లాంట్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ సంస్థ ప్రగతిలో ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్టు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన యాజమాన్యం తొలగించడం సరికాదని అన్నారు. యాజమాన్యం ఇంకోసారి ఆలోచించి తొలగించిన కార్మికులను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక నాయకులు పాల్గొన్నారు.

'మెడికల్ డివైస్' పై విద్యార్థులకు అవగాహన



శాస్త్రవేత్త నిట్టూరి నరేశ్‌కుమార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

అగనంపూడి, జూలై 18 (ఆంధ్రజ్యోతి): దువ్వాడ విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు మెడికల్ టెక్నాలజీ పార్కు సహకారంతో శుక్రవారం 'మెడికల్ డివైస్' అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలిత కార్యక్రమానికి శాస్త్రవేత్త నిట్టూరి నరేశ్‌కుమార్ జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భగా ఆయన విద్యార్థులకు మెడికల్ టెక్నాలజీ రంగంలో ఉద్యోగ అవకాశాలు, అవసరమైన నైపుణ్యం గురించి వివరించారు. విద్యార్థులకు మెడికల్ రంగంలో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. మెడిటెక్ జోన్ మార్కెటింగ్ హెడ్ మినాల్ మార్వనా మాట్లాడుతూ మెటిటెక్‌జోన్‌లో ఆధునిక అభివృద్ధి, జోన్‌లో తయారవుతున్న మెడికల్ పరికరాల గురించి వివరించారు. అనంతరం అతిథులను విజ్ఞాన్ ప్రతినిధులు సత్కరించారు.

ఉద్యోగుల మానసిక ఉల్లాసానికి 'స్టీల్‌క్లబ్'

ఉక్కుటౌన్‌షిప్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఉక్కు ఉద్యోగులకు మానసిక ఉల్లాసాన్ని అందించేందుకు స్టీల్‌క్లబ్ వినూత్న కార్యక్రమాలు చేపడుతుందని క్లబ్ కార్యదర్శి పెంటకోట రామకృష్ణ అన్నారు. శుక్రవారం క్లబ్‌లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ క్లబ్ మెంబర్లు వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలనే లక్ష్యంతో కార్యవర్గం పనిచేస్తోందని అన్నారు. ఈ సందర్భంగ పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



రోగులకు పండ్లు అందిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

శంకర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

వేపగుంట, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : నిరుపేదలకు ఉచితంగా నేత్ర శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్న శంకర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన నాయుడుతోటలో సాయిమాధవనగర్‌లో ఉన్న శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, రోగులకు శస్త్ర చికిత్సలు చేయడం ప్రశంసనీయమన్నారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేసి, వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకముందు శంకర్ ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ ఆత్మకూరి శంకర్రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కృష్ణకుమార్, వైద్యులు టి. రవీంద్ర, నస్రీన్, కృష్ణ, శిరీష, సువర్ణ, డీజీఎం కె. బంగార్రాజు, రమేష్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

'కూటమి పాలనలో ప్రజలందరికీ మేలు'

మల్కాపురం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : కూటమి పాలనలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే నాయుడు (గణబాబు) తనయుడు మౌర్య సింహా అన్నారు. శుక్రవారం ఆయన 59వ వార్డులో జరిగిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో మాట్లాడారు. వాయుపుత్ర కాలనీ నుంచి లేబర్ జంక్షన్ వరకు ఉన్న ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు నక్కా లక్ష్మణరావు, 59వ వార్డు టీడీపీ అధ్యక్షుడు హరిబాబు, క్లస్టర్ అధ్యక్షుడు దొంకన రాంబాబు, వార్డు ప్రధాన కార్యదర్శి మితిరెడ్డి శంకర్, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు బుటి శ్రీను, పొట్నూరి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నేవీ దుస్తులు ధరించి వ్యక్తి హల్‌చల్

మల్కాపురం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : నేవీ దుస్తులు ధరించి షిప్‌యార్డు కమర్షియల్ కాంప్లెక్స్ ఆవరణలో హల్‌చల్ చేసిన వ్యక్తిని నేవీ అధికారులు పట్టుకొని మల్కాపురం పోలీసులకు అప్పగించారు. కాంప్లెక్స్‌లో ఉన్న ఒక దుకాణదారుడు తన దగ్గరకు నేవీ దుస్తుల్లో ఉన్న వ్యక్తి ప్రతిరోజూ వచ్చి సిగరెట్ కాలుస్తూ గంటల తరబడి ఉంటున్నాడని నేవీ అధికారులకు సమాచారం ఇచ్చాడు. ఈమేరకు అధికారులు శుక్రవారం అతన్ని పట్టుకుని వివరాలు ఆరా తీసి, పోలీసులకు అప్పగించారు. పోలీసులు విచారించగా తనది గాజువాక అని, నేవీలో ఉద్యోగం వచ్చిందని తల్లిదండ్రులకు చెప్పడంతో వారి ఆనందం కోసం దుస్తులు ధరించి తిరుగుతున్నానని ఆ వ్యక్తి చెప్పాడు. విషయం తెలుసుకున్న నేవీ అధికారులు స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు ఇవ్వకుండానే వెనుతిరిగారు.

రైతులతో వీఎంఆర్‌డీఏ అధికారుల చర్చ

వేపగుంట, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : వేపగుంటలో 145 ఎకరాల వుడా భూవివాదానికి సంబంధించి ఉడా చిల్డ్రన్ థియేటర్‌లో వీఎంఆర్‌డీఏ అధికారులు రైతులతో శుక్రవారం చర్చలు జరిపారు. తాము ఆక్రమణదారులం కాదని, హక్కుదారులమని రైతులు తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నామని వివరించారు. అధికారులు ఎకరాకు 1500 గజాలు అభివృద్ధి చేసిన స్థలం ఇస్తేనే తాము భూములను ఖాళీ చేస్తామని తెలిపారు.రైతుల డిమాండ్లను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని అధికారులు చెప్పారు. కార్యక్రమంలో వుడా ఎస్టేట్ అధికారి దయానంద్, కార్పొరేటర్ శ్రీనివాసరావు, నాయకులు శేసెట్టి అప్పారావు, దేముడు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు సాంకేతిక నైపుణ్యాన్ని అలవర్చుకోవాలి

- వృత్తిని ఎంజాయ్ చేస్తేనే అత్యుత్తమ ఫలితాలు
- ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ అధినేత నాగేశ్వర్‌రెడ్డి


డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డికి మెడల్ అందజేస్తున్న డాక్టర్ రవిరాజు, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సంధ్యాదేవి తదితరులు


డాక్టర్ ప్రవీర్‌రాయ్ చౌదరికి మెడల్ అందజేస్తున్న డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డి, డాక్టర్ రవిరాజు, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సంధ్యాదేవి తదితరులు

విశాఖపట్నం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): వైద్యులు సాంకేతిక నైపుణ్యాన్ని అలవర్చుకోవడం ద్వారా అత్యుత్తమ ప్రతిభను కనబరిచి, మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ అధినేత, పద్మ విభూషణ్ డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్ర మెడికల్ కళాశాల సెంటినరీ బిల్డింగ్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రొఫెసర్ వి.బ్రహ్మయ్య శాస్త్రి స్మారకోపన్యాసం, ప్రొఫెసర్ టి.రవి రాజు ఎక్సలెన్స్ అవార్డు ప్రదానోత్సవంలో ఆయన 'గొప్ప డాక్టర్ కావడం ఎలా' అనే అంశంపై ప్రసంగించారు. వైద్యులకు సాంకేతిక నైపుణ్యం అవసరమని, అత్యవసర పరిస్థితుల్లో అది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రోగులు చెప్పింది 70 శాతం వరకు వినడం ద్వారా గొప్ప డాక్టర్ అయ్యే అవకాశం ఉందన్నారు. మంచి డాక్టర్‌కు మంచి టీమ్ కూడా ఉండాలన్నారు. వృత్తుల్లో నేర్చుకున్న అంశాలతో విద్యార్థులు వైద్య సేవలను అందించలేరని, మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులపై అవగాహన పెంచు కోవాలన్నారు. నిరంతరం నేర్చుకుంటూ ఉండాలని, వృత్తి పరిధి పైనే విజయం ఆధారపడి ఉంటుందన్నారు. సానుకూల దృక్పథం, పాజిటివిటీ, శారీరక శ్రమ ఉండాలన్నారు. బర్న్ అవుట్ సిండ్రోమ్ పెను సమస్యగా మారుతోందన్నారు. ఆన్‌లైన్‌లో అధిక సమయాన్ని వెచ్చించ కూడదని, హార్డ్ వర్క్ కాకుండా, వృత్తిని ఎంజాయ్ చేస్తూ పని చేయాలన్నారు. గొప్ప మానవతావాదిగా ఉన్న డాక్టర్ ఎప్పుడూ గొప్ప వైద్యుడేనన్నారు. ప్రొఫెసర్ టి.రవిరాజు ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న అమెరికన్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రవీర్ రాయ్ చౌదరి కిడ్నీ వ్యాధులను నయం చేసే అంశంపై ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా క్రానిక్ కిడ్నీ డిసీజ్ బారినపడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. సుమారు 850 మిలియన్ల మంది ప్రజలు సీకేడీతో బాధపడుతున్నారని, అమెరికాలో వంద మిలియన్ల మంది బాధితులు ఉన్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక మరణాలకు క్రానిక్ కిడ్నీ డిసీజ్ ఎనిమిదో కారణమన్నారు. ఈ వ్యాధి అనేక దేశాల్లోని ప్రజలను పేదరికంలోకి నెడుతోందన్నారు. గత 30 ఏళ్లుగా ఈవ్యాధితో మృత్యువాత పడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం, సకాలంలో పరీక్షలు నిర్వహించడం, మందులు ఇవ్వడం, రోగుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించడం ద్వారా మరణాలను తగ్గించవచ్చన్నారు. ఇద్దరు గొప్ప వైద్యులను ఒకే వేదికపైకి తీసుకురావడం ఆనందంగా ఉందని డాక్టర్ రవిరాజు అన్నారు. ఇప్పటివరకు ప్రొఫెసర్ బ్రహ్మయ్యశాస్త్రి స్మారకోపన్యాసాన్ని నిర్వహించిన తీరును వివరించారు. ప్రొఫెసర్ బ్రహ్మయ్యశాస్త్రి స్మారక, డాక్టర్ టి.రవిరాజు ఎక్సలెన్స్ అవార్డులను (2024, 25) ఇద్దరు వైద్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యాదేవి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాధ, డాక్టర్ పీవీ సుధాకర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పెద వీర్రాజు, డాక్టర్ గిరినాథ్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ ఆదినారాయణ, డాక్టర్ కూటికుప్పల సూర్యారావు, డాక్టర్ వి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీకి శతాబ్ది భవనం అప్పగింత


భవనం అప్పగింత పత్రాలతో ప్రొఫెసర్ రవిరాజు, ఏఎంసీ ప్రిన్సిపాల్ సంధ్యాదేవి

విశాఖపట్నం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర మెడికల్ కళాశాల శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని పూర్వ విద్యార్థులు సమకూర్చిన నిధులతో కళాశాల ఆవరణలో నిర్మించిన శతాబ్ది భవనాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించారు. సెంటినరీ బిల్డింగ్‌లో శుక్రవారం అప్పగింత కార్యక్రమాన్ని వైద్యులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ ప్రొఫెసర్ టి.రవిరాజు, ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కేవీఎస్ఎం సంధ్యాదేవి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా రవిరాజు మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని పూర్వ విద్యార్థుల సాయంతో భవనాన్ని నిర్మించామని, పూర్తిగా అందుబాటులోకి రావడంతో కళాశాలకు అప్పగించామన్నారు. కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాధ, డాక్టర్ పీవీ సుధాకర్, డాక్టర్ పెదవీర్రాజు, డాక్టర్ గిరినాథ్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ నవీన్, డాక్టర్ శిల్ప, డాక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి జిల్లా బాస్కెట్‌బాల్ జట్ల ఎంపికలు

విశాఖపట్నం స్పోర్ట్సు, జూలై 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా జూనియర్ పురుషులు, మహిళల బాస్కెట్‌బాల్ జట్ల ఎంపికలు ఈ నెల 25 నుంచి 27 వరకు చంద్రంపాలెం జిల్లా పరిషత్ స్కూల్‌లో నిర్వహించనున్నామని బాస్కెట్‌బాల్ సంఘం కార్యదర్శి భూషణరావు తెలిపారు. పాల్గొనదలిచినవారు జనవరి 1, 2007న లేదా ఆ తర్వాత పుట్టినవారై ఉండాలన్నారు. ఆసక్తి గలవారు ఈ నెల 23లోగా పేర్లు నమోదు చేసుకోవాలని, జిల్లా జట్టుకు ఎంపికైనవారు ఆగస్టు 14 నుంచి పిఠాపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. మరిన్ని వివరాలకు భూషణరావు 99667 53209 నంబరులో సంప్రదించాలన్నారు.

A.P SAMAGRA SHIKSHA, VISAKHAPATNAM DISTRICT
DEPARTMENT OF SCHOOL EDUCATION
e-procurement Tender Notice
Tenders are invited from the Contractors for Construction of Classrooms, Dormitories, and Toilets at Netaji Subhash Chandra Bose Awasiya Vidyalayam, Bheemunipatnam (V&M), Visakhapatnam District with an estimate cost of Rs.80.00 lakhs. These works are being tendered under 'e' procurement. "Start Date: 19.07.2025 at 4.PM. Last date:06.08.2025 up to 2.00 PM.
Note : Details can be viewed at https://tender.eprocurement.gov.in or Contact in person at the office of the E.E., APSS, Visakhaaptnam District. Cell: 9182650590.
Sd/- The EXECUTIVE ENGINEER,
A.P. Samagra Shiksha, Visakhapatnam District

శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానం
సింహాచలం, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 0891 2764949
Website : www.simhachalamdevasthanam.net
email : endow-eosvlnsd@gov.in, jc_eo_simhachalam@yahoo.co.in
ఇ - ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
ఆర్.సి.నెం. జ1/486/2024 తేది. 18.07.2025
శ్రీస్వామి వారి దేవస్థానము నందు కొండ దిగువ సివిల్ (1 నెం.) పనికి గాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరబడినవి.
1) Construction of Retaining Wall near Palem Road and Steps Attached to new Platform at Koneru Pushkarani, Downhill.
ఫై పనులకు www.apeprocurement.gov.in & https://tender.eprocurement.gov.in ద్వారా టెండర్లు పిలువబడినవి. Website : www.simhachalamdevasthanam.net
Contact : +91 9985859889
సం॥ వి.త్రినాథరావు
కార్యనిర్వహణాధికారి

CLASSIFIEDS

CHANGE OF NAME
★ I, YELLAMALLI VENKATESWARA RAO (Old Name) S/o. Yellamalli Narasimha Murty, Resident of: 8-66, Nagarjuna Street, Razole, Dr. B.R.Ambedkar Konaseema. Change my Name from YELLAMALLI VENKATESWARA RAO (Old Name) to YELLAMALLI VENKATESWARARAO (New Name) hence forth I am being called as YELLAMALLI VENKATESWARA RAO (New Name) all purposes.
AJV_241614

WANTED
» 2 Wheeler Bike & Mopied Mechanic Wanted. Address : Goutam Bike Service Center. Santosh nagar, Kailasapuram Road, Visakhapatnam - 530024. Contact - SAI : 9849539529.
AJV_241615

WANTED
» Visakha Industry Security & Rama Associates సంస్థ యందు (హౌస్ కీపింగ్ / సెక్యూరిటీ) మార్కెటింగ్ చేయుటకు మంచి అనుభవం గల మార్కెటింగ్ ఆఫీసర్స్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్: 9948885487, 9248111689.
AJV_241608

WANTED
★ ఆయుర్వేద మెడిసిన్ ప్యాకింగ్ కొరకు స్త్రీ/పురుషులు కావలెను. మంచి జీతం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. సంప్రదించండి: 9193427214
AJH-003335

FINANCE
ప్రైవేట్ పెట్టుబడి, ప్రభుత్వ ఉద్యోగులకు సులభముగా పర్సనల్ లోన్లు, హౌసింగ్ లోన్లు, మిషనరీ లోన్లు, బిజినెస్ లోన్లు ... సెల్: 9394999609
AJD-244805

FLAT FOR SALE
» అక్కయ్యపాలెం చెక్కుడు రాయి బిల్డింగ్ దగ్గర్లో కొత్త 2BHK Flat, 52 లక్షలకే అమ్మబడును కలదు Contact : 9866321992
AJV_241506
» Flat for sale Dwarakanagar main road First floor 1925 sqft, Fifth Floor 2025 sqft., Commercial Complex Ph: 9666618585
AJV_231148

OLD AGE HOME
» వృద్ధులకు మంచి ఆహ్లాదకర భోజనం, వసతి మరియు వైద్య సేవలు కలవు మరియు మీ ఇంటి వద్దకే సేవలు. @ మధురవాడ. సంప్రదించండి: 9640428395, 9849528395
AJV_241505

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలలో ప్రచురింపబడే ముఖ్య సమాచారం కొరకు తగిన రీతిలో నిజానిజాలను పూర్తిగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లకు ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించిన పాఠకులు బ్యాంక్ అకౌంట్ ద్వారా/ఇతరత్రా సమ్మిండబడిన/క్లెయిమ్స్‌లకు, దళ్ల ఇవ్వకూడదు. ప్రకటనదారుడితో జరుపుకొను లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - పబ్లిసిటీ

For Advertisement Contact :
9963231176
9966165093

మూడు నెలల్లో బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీచేయాలి

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్


అధికారులతో సమీక్షిస్తున్న ఎస్సీ కమిషన్ సభ్యుడు రామచందర్

మహారాణిపేట, జూలై 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బ్యాక్‌లాగ్ పోస్టులను మూడు నెలల్లో భర్తీ చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ సూచించారు. ఎస్సీ సంక్షేమ కార్యక్రమాల అమలుపై శుక్రవారం కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏయూలో నాలుగేళ్లుగా బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. మూడు నెలల్లో భర్తీ చేసి నివేదిక ఇవ్వాలని రిజిస్ట్రార్‌ను ఆదేశించారు. ఉపాధి కార్యక్రమాలపై ఎస్సీలకు అవగాహన కల్పించి బ్యాంకు రుణాలు అందించాలని సూచించారు. అట్రాసిటీ పిర్యాదు రాగానే కేసు నమోదు చేయాలని, సకాలంలో ఆ పనిచేయని అధికారులు ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సూచించారు. రం ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమై, సమస్యలను తెలుసుకున్నారు. బోర్డు కమిటీ సభ్యులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఉపాధి, శిక్షణ, సీఎస్ఆర్ నిధుల వినియోగం, సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. విద్యార్థులకు పుస్తకాల కోసం నిధులు పునరుద్ధరించాలని ఈడీ, సీజీఎంలను ఆదేశించారు. అనంతరం సంస్థ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, డీఆర్వో ప్రసాద్, హెచ్‌పీసీఎల్ ఈడీ రమేష్‌కృష్ణన్, సీజీఎం జికిరణ్‌కుమార్, మేనేజర్లు, అమర్, కిరణ్, క్రాంతికుమార్, నవీన్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

హెచ్‌పీసీఎల్ సందర్శన

మల్కాపురం: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడేపల్లి రామచందర్ శుక్రవారం హెచ్‌పీసీఎల్‌ను సందర్శించారు. ఉద్యోగ నియామకాలు, పదోన్నతుల్లో రిజర్వేషన్లను పక్కాగా అమలుచేయాలన్నారు. సీఎస్ఆర్ నిబ్బంది గౌరవించడం సమర్పించి స్వాగతం పలికారు.హెచ్‌పీసీఎల్‌లోని పలు విభాగాలను సందర్శించారు. అనంత

సంపత్ వినాయగర్ ఆలయంలో ఇస్రో చైర్మన్ నారాయణన్

- కుటుంబ సమేతంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పూజలు


ఆలయంలో ఇస్రో చైర్మన్ నారాయణన్


పూజల్లో మాధవ్ దంపతులు

సిరిపురం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): నగరంలోని సంపత్ వినాయగర్ ఆలయంలో శుక్రవారం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్, సీనియర్ అంతరిక్ష పరిశోధకులు పూజలు చేశారు. దేవస్థానం తరఫున వేదపండితులు వారికి స్వాగతం పలికారు. చైర్మన్ గోత్రనామాలతో స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, అష్టోత్తర శతనామార్చనలు చేశారు. అనంతరం మండపంలో వేదాశీర్వచనాలిచ్చారు. ఆలయ ఈవో డీవీవీ ప్రసాదరావు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. కాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కుటుంబసమేతంగా సంపత్ వినాయగర్‌ను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం, 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. మాధవ్‌కు పండితులు వేదాశీర్వాదాలు, అధికారులు ప్రసాదాలు అందజేశారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో రోలర్ స్కేటింగ్ రింక్‌లు

- శాప్, వీఎంఆర్డీఏ చైర్మన్లు రవినాయుడు, ప్రణవ్ గోపాల్


స్కేటింగ్ సంఘం ప్రతినిధులతో శాప్, వీఎంఆర్డీఏ చైర్మన్లు

విశాఖపట్నం స్పోర్ట్సు, జూలై 18 (ఆంధ్రజ్యోతి): విశాఖలోని స్కేటింగ్ రింక్‌లను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపడతామని స్పోర్ట్సు అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చైర్మన్ రవినాయుడు, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ సమావేశమై స్కేటింగ్ సంఘం ప్రతినిధులు, ఆర్కిటెక్టర్లు, ఇంజనీర్లతో చర్చించారు. రవినాయుడు మాట్లాడుతూ 2027లో జరగనున్న ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు విశాఖ ఆతిథ్యమివ్వనున్న నేపథ్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర క్రీడారంగానికి ప్రతిష్ఠాత్మకంగా నిలిచిన ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌ను విజయవంతంగా నిర్వహించి ఆసియా దేశాలలో రాష్ట్ర క్రీడారంగ ఖ్యాతిని పెంచాలని ప్రతినిధులకు సూచించారు. అందుకు అవసరమైన సదుపాయాల కల్పనకు సంబంధించి ఆర్కిటెక్టర్లు, ఇంజనీర్లు, అనుభవజ్ఞులైన స్కేటింగ్ ప్రతినిధులతో సంప్రదించి నివేదిక రూపొందించాలన్నారు. దీంతో తగ్గట్టుగా వీఎంఆర్డీఏ, శాప్ తగిన చర్యలు చేపట్టి దేశంలోనే అత్యుత్తమ స్కేటింగ్ రింక్‌లను అందుబాటులోకి తీసుకువస్తుందన్నారు. ఈ సమావేశంలో స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి భరత్, శాప్ డైరక్టర్లు, వీఎంఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ చరిత్ర ఒలింపియాడ్‌కు అభినవ్


అభినవ్ రెడ్డి

మహారాణిపేట, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ప్యారిస్‌లో ఈ నెల 19 నుంచి 27 వరకు జరిగే అంతర్జాతీయ చరిత్ర ఒలింపియాడ్‌కు నగరానికి చెందిన అభినవ్ రెడ్డి ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా ఎంపికైన ఇద్దరు విద్యార్థులలో అభినవ్‌రెడ్డి (12) దేశం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇంటర్మీడియట్ ఫైనల్ విభాగంలో తలపడనున్నారు.

జాతీయ బాక్సింగ్ టోర్నీకి ఫరీద్


షేక్ ఫరీద్

విశాఖపట్నం స్పోర్ట్సు, జూలై 18 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన షేక్ ఫరీద్ సబ్ జూనియర్ జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. ఇటీవల విశాఖలో జరిగిన సబ్ జూనియర్ బాలబాలికల ఛాంపియన్‌షిప్ టోర్నీలో బాలుర 52 కిలోల వెయిట్ కేటగిరీలో ఫరీద్ స్వర్ణ పతకం సాధించాడు. ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న జాతీయ బాక్సింగ్ టోర్నీకి ఎంపికైన ఫరీద్‌ను ద్రోణాచార్య అవార్డీ ఎ.వెంకటేశ్వరరావు అభినందించారు.

స్మార్ట్ మీటర్లపై రగడ

...5వ పేజీ తరువాయి

వారికి కూడా స్మార్ట్ మీటర్లు పెడతామని, ఏర్పాట్లు జరుగుతున్నాయని ఈపీడీసీఎల్ అధికారులు ప్రకటించారు.

ఉమ్మడి విశాఖ జిల్లాలో తొలుత వ్యవసాయ కనెక్షన్లకు గత వైసీపీ ప్రభుత్వంలోనే స్మార్ట్ మీటర్లు పెట్టారు. ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీలు, పరిశ్రమలు, వాణిజ్య మీటర్లకు పెడుతున్నారు. గృహాలకు స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రక్రియ పూర్తిస్థాయిలో మొదలు కాలేదు. వారు క్రితమే ఆ పనులు కూడా చేపట్టాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి.

వ్యతిరేకత ఎందుకంటే?

స్మార్ట్ మీటరు పెడితే మొబైల్ ఫోన్‌ను నెల నెలా ఎలాగైతే ముందుగా రీచార్జి చేసుకుంటామో..ఈ మీటర్‌ను కూడా అలాగే ముందుగా బిల్లు చెల్లించి రీచార్జి చేసుకోవాలి. ప్రస్తుతం విద్యుత్ వాడిన తరువాత బిల్లు ఇస్తున్నారు. దానికి చెల్లించడానికి రెండు వారాల గడువు ఉంటోంది. ఈ మీటరు పెడితే బిల్లు ముందుగానే కట్టాలి. అందుకే చాలామంది వ్యతిరేకిస్తున్నారు.

● ఈ మీటర్లను పెట్టుకుంటే బిల్లు ఎక్కువ వస్తుందని చాలామంది ఆరోపిస్తున్నారు. వినియోగదారుడు ఇంట్లో మీటరును అధికారులు ఆఫీసులో కూర్చుని మేనేజ్ చేసే అవకాశం ఉందని అనుమానం వ్యక్తంచేస్తున్నారు.

● ఒక్కో విద్యుత్ స్మార్ట్ మీటర్‌ను ప్రభుత్వం సుమారుగా రూ.7 వేలు వెచ్చించి కొనుగోలు చేసింది. ఆ మొత్తాన్ని వినియోగదారుడి నుంచే నెలనెలా బిల్లులో వసూలు చేస్తారని ప్రచారం జరుగుతోంది. అవసరం లేని మీటర్లు పెట్టి డబ్బులు వసూలు చేయడాన్ని కూడా వినియోగదారులు వ్యతిరేకిస్తున్నారు.

200 యూనిట్లు దాటితే...

200 యూనిట్లు దాటిన ప్రతి ఒక్కరికీ ఈ మీటర్లు పెడతారు. ప్రభుత్వం నుంచి రాయితీ పొందే వారికి, 200 యూనిట్ల కంటే తక్కువ వాడేవారికి వీటిని కావాలన్నా పెట్టరు.

అవన్నీ అపోహలు



స్మార్ట్ మీటర్లు పెడితే ఎక్కువ బిల్లు వస్తుందనేది అపోహ. అవాస్తవ ప్రచారం మాత్రమే. అలాంటి తప్పులు ఏమైనా జరిగితే సమీక్షించుకుని, చర్యలు చేపట్టడానికి వ్యవస్థలు ఉన్నాయి. అదే విధంగా మీటరుకు డబ్బులు వసూలు చేస్తారనేది కూడా దుష్ప్రచారమే. అది పూర్తిగా ఉచితం. గృహాలకు స్మార్ట్ మీటర్ల ప్రక్రియ ఇప్పుడే ప్రారంభమైంది. పూర్తి కావడానికి సమయం పడుతుంది. మీటరు సరఫరా చేసిన సంస్థ పదేళ్ల పాటు దాని నిర్వహణ బాధ్యతలు చూస్తుంది. - శ్యాంబాబు, ఎస్‌ఈ, విశాఖపట్నం సర్కిల్

అప్పన్న సన్నిధిలో అశోక్‌గజపతిరాజు

...5వ పేజీ తరువాయి

ప్రతినిధులు, పలువురు ఆదివారం గ్రామస్థులు శాలువాలు, పుష్పమాలికలతో అభినందించారు. అందరికీ ఆయన చిరునవ్వుతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్‌గజపతిరాజు మీడియాతో మాట్లాడుతూ తన తాత, తండ్రి నుంచి తమ బిడ్డల వరకూ సింహాచలాధీశుని సేవలు చేయగలగడం స్వామి కటాక్షంగా భావిస్తున్నట్టు చెప్పారు. బాల్యంలో తండ్రి పీవీజీ రాజు తమ తల నీలాలను సమర్పించడం, ఆ తరువాత తమ బిడ్డల తలనీలాలు సమర్పించడం నుంచి నేటివరకూ జరిగిన పరిణామాలను ఆయన గుర్తుచేసుకున్నారు.

జోరుగా మత్తు మందుల విక్రయం

...5వ పేజీ తరువాయి

చూసుకుని రావడం పరిపాటిగా మారిపోతున్నారు. అంతే కాదు మెడికల్ స్టోర్స్ ఏర్పాటుకు అనుమతులు, రెన్యువల్ తదితర అంశాలకు సంబంధించి వసూళ్లకు పాల్పడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఆ ఉద్యోగిదే పెత్తనం..

ఈ కార్యాలయంలో పనిచేసే ఓ ఉద్యోగి మొత్తం చక్రం తిప్పుతున్నారనే ప్రచారం ఉంది. సదరు ఉద్యోగి చెప్పినట్టు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు కూడా నడుచుకోవాల్సిందేనని ఆశాఖ వర్గాలే చెబుతున్నాయి. ఉన్నతాధికారులు దృష్టిసారించాలని పలువురు కోరుతున్నారు.

తలసేమియా రన్‌కు వచ్చే వాహనాలకు పార్కింగ్

సిరిపురం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఆర్కేబీచ్ రోడ్డులో జరిగే తలసేమియా రన్ కు వచ్చే వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేసినట్టు పోలీసులు తెలిపారు. ఆలిండియా రేడియో జంక్షన్‌లోని ఏపీఐఐసీ గ్రౌండ్, ఎన్టీఆర్ సర్కిల్ సీ పెరల్, ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్, ఏయూ కన్వెన్షన్ హాల్ ఎంజీఎం గ్రౌండ్, డచ్ హౌస్ అపార్ట్‌మెంట్ వద్ద పార్కింగ్ చేసుకోవాలన్నారు. మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 9 వరకు ట్రాఫిక్ డైవర్షన్ అమల్లో ఉంటాయన్నారు.

క్రైం... crime news

స్పా సెంటర్‌లో వ్యభిచారం

- ద్వారకానగర్‌లో లావిస్ స్పా సెంటర్‌పై పోలీసుల దాడి
- అదుపులో నిర్వాహకుడు, మరో ఆరుగురు

సీతంపేట, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ద్వారకానగర్ మొదటి లైన్‌లో గల ఒక స్పా సెంటర్‌పై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో స్పా ముసుగులో వ్యభిచారం చేస్తున్నట్టు గుర్తించి నిర్వాహకులతో పాటు నలుగురు యువతులను అదుపులోకి తీసుకున్నారు. ద్వారకా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లావిస్ స్పా సెంటర్‌ను శివ కిషోర్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నాడు. అయితే ఇందులో గుట్టుగా యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం పోలీసులు స్పా సెంటర్‌పై దాడి చేసి ఇద్దరు విటులు, నలుగురు యువతులను పట్టుకున్నారు. స్పా సెంటర్ నిర్వాహకుడు శివకిషోర్‌తో పాటు విటులు, నలుగురు యువతులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

మల్కాపురం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): లారీ ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన నేవల్ డాక్‌యార్డు ఎదురుగా ఉన్న గోడౌన్స్ వద్ద గురువారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు జలగడుల వెంకట్రావు (38) గోడౌన్స్‌లో పనిచేస్తూ, అక్కడే నిద్రపోతుంటాడు. గురువారం రాత్రి గోడౌన్స్ రోడ్డులో నిలబడి ఉండగా అటుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో వెంకట్రావు వెనుక చక్రాల కింద పడి మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. మృతుడి సోదరుడి కుమారుడు పవన్ కల్యాణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్నేహ సంధ్య ఏసీఎఫ్‌కు అనుమతుల జారీ



ఫైనల్ అప్రూవల్ అందిస్తున్న వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్, చైర్మన్ ప్రణవ్‌గోపాల్

విశాఖపట్నం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పారిశ్రామికవేత్తలు అంతా కలిసి గంభీరం సమీపాన వయో వృద్ధులకు వైద్యసేవలు అందించేందుకు నిర్మిస్తున్న స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ (ఏసీఎఫ్)కు వీఎంఆర్డీఏ ఫైనల్ అప్రూవల్ అందజేసింది. అనుమతి పత్రాలను శుక్రవారం అందుకున్న ఏసీఎఫ్ ప్రతినిధులు నరేశ్‌కుమార్, కిశోర్‌లు ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలుపుతూ త్వరలోనే ఏసీఎఫ్‌ను ప్రారంభిస్తామని ప్రకటించారు.

మానవ వనరులపై సీఐఐ సదస్సు


కరపత్రం విడుదల చేస్తున్న సీఐఐ ప్రతినిధులు

విశాఖపట్నం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) నగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం మానవ వనరులపై మూడో సదస్సును నిర్వహించింది. సీఐఐ రాష్ట్ర చైర్మన్ మురళీకృష్ణ గన్నమనేని మాట్లాడుతూ విలువలు, సున్నితమైన మానవ ప్రవర్తనను నడిపిస్తాయని, కొత్త ఆవిష్కరణలకు ప్రేరణ కలిగిస్తాయన్నారు. సంస్థల శాశ్వతంగా ఉండటానికి ఇవి దోహదపడతాయన్నారు. ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయ కమిషనర్ అమరేష్ ఉద్యోగుల సామాజిక భద్రతపై మాట్లాడారు. సీఐఐ పూర్వ చైర్మన్ ఆర్‌ఎస్ రుద్రరాజు వ్యాపార అవసరాలకు అనుగుణంగా ప్రపంచ కోర్‌ను అమలు చేయాలన్నారు. సమావేశంలో కెజీరినాస్ శేత తదితరులు మాట్లాడారు. ఉద్యోగులను విలువలు కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దడంపై పలు సూచనలు చేశారు.

జగదాంబ
DOLBY ATMOS LASER 4K
11.00, 2.30, 6.30, 10.00


శారద
4K DOLBY ATMOS
11.00, 2.30, 6.30, 10.00


రమాదేవి
4K DOLBY
11.00AM, 10.00PM 2.30PM, 6.30PM
